


సమాచార హక్కు చట్టం సాధనకు ఉపకరణం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక





మంగళవారం 04-08-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 117 రూ॥ 6.00








# నగర పర్యావరణానికి జీవం పోస్తున్న హైడ్రా

## హైడ్రా చర్యలవల్ల పెరిగిన భూగర్భ జాలాల మట్టం




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


### హైడ్రా కోసం ప్రజల అడుగులు..భారీ సంఘీభావ ర్యాలీ!



### ప్రభుత్వ భూములను కాపాడిన హైడ్రా



- తగ్గిన దోమలబెడద, పెరిగిన జీవన ప్రమాణాలు
- కొత్తలో సందేహం వున్నా తర్వాత హైడ్రాకు పెరిగిన ప్రజల మద్దతు
- ఇతర నగరాల్లో కూడా హైడ్రాకు ప్రజల మద్దతు
- హైడ్రాకు అనుకూలంగా వరంగల్, కరీంనగర్, ఖమ్మంలలో ఆన్‌లైన్‌లో సంతకాల సేకరణ
- హైదరాబాద్‌లో రంగనాథ్‌కు సంఘీభావ ర్యాలీలు
- రంగనాథ్‌కు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు
- డివిజన్ బెంచ్‌కు అప్పీలుకు సన్నాహాలు
- హైడ్రాకు మరిన్ని అధికారాలు కల్పించేందుకు నిర్ణయం
- కోర్టుల ద్వారా అడ్డంకులు సృష్టిస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియా
- ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం ఒక కారణం

### హైడ్రాకు తెలంగాణ వ్యాప్తంగా మద్దతు ...వరంగల్ జిల్లా , కరీంనగర్ జిల్లా, ఖమ్మ జిల్లాలో కూడా హైడ్రా సేవలు రావాలంటున్న ప్రజలు



వరంగల్
Bhadrakali Lake



కరీంనగర్
Lower Manair Dam






ఖమ్మం
Munneru River



వరంగల్ , హనుమకొండ ఏరియల్ ఫోటో

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

హైదరాబాద్, నేటిధాత్రి:

హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చడంలో, అలాగే నాలాలు మరియు చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల ఆక్రమణలను తొలగించడంలో హైడ్రా (హైడ్రాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నదనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. అక్రమ కట్టడాలను క్లియర్ చేయడం ద్వారా నగరం ఎదుర్కొంటున్న ప్రధాన పర్యావరణ మరియు




వరద సమస్యలకు చక్కని పరిష్కారం చూపింది. నగరంలో వర్షపు నీరు సజావుగా సాగడానికి నాలాలు, చెరువుల బఫర్ జోన్లు ఎంతో ముఖ్యం. అక్రమ కట్టడాల వల్ల ఇవిఇరుకైపోవడంతో కొద్దిపాటి వర్షానికే కాలనీలు మునిగిపోయేవి. నగరాన్ని వరదలనుంచి రక్షించాలంటే వీటని తొలగించడం అత్యంత అవసరం. ఆ పనిని హైడ్రా చక్కగా పూర్తిచేస్తున్నది. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో కాంక్రీట్ కట్టడాలను తొలగిం చడం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇం కే అవకాశం పెరుగుతుంది. ఇది నగరంలో పడిపోతున్న భూగర్భ జల మట్టాలను మళ్లీ పెంచడానికి ఎంతగానో దోహదపడుతోంది. ఆక్రమణలకు గురైన చెరువులను స్వాధీనం చేసుకుని, వాటి చుట్టూ మొక్కలు నాటడం, వాకింగ్ ట్రాక్‌లు మరియు పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా నగర పర్యావరణానికి సరికొత్త జీవం పోస్తున్నారు. జలవనరుల చుట్టూ ఉండే బఫర్ జోన్లు పక్షులు, కీటకాలు మరియు స్థానిక వఅక్షజాలానికి ఆవాసాలుగా ఉంటాయి. ఆక్రమణలు తొలగించ డం వల్ల ఈ సహజ పర్యావరణ వ్యవస్థ మళ్లీ పుంజుకోవడం కీలకం!

### ఉప్పల్ నల్ల చెరువుకు పూర్వవైభవం

ఉదాహరణకు ఉప్పల్ నల్లచెరువు చుట్టూ వున్న అక్రమ కట్టడాలను పూర్తిగా తొలగించి, చెరు వుకు హైడ్రా పూర్వ వైభవాన్ని తెచ్చింది. దీనివల్ల వరద సమస్యలు తగ్గడం, చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే ప్రశంసలు పొందిన ఈ ప్రాజెక్ట్ ద్వారా చెరువును పూర్తిగా పునరుద్ధరించి, చుట్టుపక్కల మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకున్నా రు.అ గాపురా నాలా నుంచి 56 ట్రక్‌ల పూడిక, ప్లాస్టిక్ మరియు గఅహ వ్యర్థాలను మానవ శ్రమతో తొలగించారు. ఇరుకైన ఈ డ్రైనేజీ ఛానల్ నుండి టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు, పాత పరుపులుమరియు పూడికను తొలగించి మూసీ నదికి వరద నీటి ప్రవాహాన్ని సులభతరం చేశారు. దీనివల్ల మెహదీపట్నం, నాంపల్లి పరిసరాల నుండి మూసీ నదికి వర్షపు నీరు సజావుగా పారుతోంది. రామంతాపూర్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ మరియు బఫర్ జోన్ పరిధిలో ఉన్న జీం2 కమర్షియల్ బిల్డింగ్, ఆటో గ్యారేజీలను కూల్చివేశారు. 16 ఎకరాల ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకుని ఎఫ్‌టీఎల్ పరిధిని విస్తరించారు.రూ.19 కోట్ల వ్యయంతో చేపట్టిన చెరువు పునరుద్ధరణ ప్రాజెక్టులో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ వాణిజ్య నిర్మాణాలను తొలగించారు. ఈ విధంగా కఠినమైన నిబంధనలు (జీఓ.ఎంఎస్ నెం. 168) అమలు చేయడం ద్వారా, రియల్ ఎస్టేట్ లాబీలకు చెక్ పెట్టి హైదరాబాద్ భవిష్యత్తు తరాలకు సురక్షితమైన మరియు కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించడంలో హైడ్రా కీలకపాత్ర పోషిస్తోంది.


08లో


### ప్రజల మద్దతు

హైదరాబాద్‌లో చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపునకు హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై రాజకీయంగా విమర్శలు వస్తున్నప్పటికీ, స్థానిక ప్రజల నుండి మాత్రం సంపూర్ణ మద్దతు లభిస్తోంది. ఇరుకైన కాలనీలలో నివసించే సాధారణ పౌరులు హైడ్రా చర్యలను స్వాగతిస్తున్నారు. గతంలో కేవలం 5 సెంటీమీటర్ల వర్షానికే అమీర్‌పేట, ఉప్పల్ వంటి అనేక లోతట్టు ప్రాంతాలు పూర్తిగా మునిగిపోయేవి. హైడ్రా నాలాలను క్లియర్ చేయడంతో, ఈ వర్షాకాలంలో వరద నీరు సాఫీగా సాగిపోవడాన్ని స్థానికులు కళ్లారా చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగునీటితో నిండిపోయిన ఉప్పల్ నల్లచెరువు, బతుకమ్మ కుంట వంటి వాటిని హైడ్రా కేవలం కొన్ని నెలల్లోనే స్వచ్ఛమైన జలాశయాలుగా మార్చింది. ఈ మార్పు స్థానిక కాలనీల రూపురేఖలను మార్చడంతో ప్రజలు సంతోషిస్తున్నారు. చెరువుల పూడికతీతతో చుట్టుపక్కల ప్రాంతాల లో బోర్లలో నీటి మట్టాలు పెరిగాయి. దుర్వాసన, దోమల బెడద తగ్గడం వల్ల స్థానిక నివాసితుల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. బడా బిల్డర్లు, రాజకీయ నాయకులు కబ్జా చేసిన సుమారు రూ.50,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను, పార్కులను హైడ్రా స్వాధీనం చేసుకుంది. చట్టం ముందు అందరూ సమానమే అని **నిరూపించడం ప్రజల్లో నమ్మకాన్ని పెంచింది.**

మొదట్లో కూల్చివేతలపై ప్రజల్లో కొంత సందేహం ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయి ఫలితాలు చూసిన తర్వాత మద్దతు వెల్లువెత్తింది. శేరిలింగంపల్లి (తుమ్మిడికుంట), మధురానగర్ వంటి ప్రాంతాలలో స్థానిక ప్రజలు భారీ వర్షంలో సైతం హైడ్రాకు మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు. కమిషనర్ ఏవీ రంగనాథ్ మరియు హైడ్రా బలందానికి మద్దతుగా నగర పౌరులు ఛేంజ్.ఆర్గ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో ఆన్‌లైన్ పిటిషన్లు ప్రారంభించి సంతకాలు సేకరిస్తున్నారు. కేవలం కట్టడాలు కూల్చడమే కాకుండా,





# నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 04-08-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 117 రూ॥ 6.00














చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# ఇక్కడ బకాయిలు..అక్కడ ఆస్తులు!

## బడా మిల్లర్ల బకాయిలు కన్నీంగ్ కహాని!










- ఇక్కడ అప్పుల పాలయ్యామని గగ్గోలు!

## పొరుగు రాష్ట్రాలలో పెట్టుబడులు, వ్యాపారాలు!

- అంతస్తుల మీద అంతస్తులతో బిల్డింగులు!
- ఊపర్ పరేషాని కహాని.. అందర్ బడా ఆమ్దాని!
- అయినా అప్పుల పాలయ్యామని పెడ బొబ్బలు.
- ప్రభుత్వం ఇచ్చిన వడ్లు తిరిగి ఇవ్వలేదు.
- 8 సంవత్సరాలనుండి మొత్తం బకాయిలు చెల్లించలేదు.
- అయినా ఎలా అప్పుల పాలయ్యారు? ఎందుకు లాస్ అయ్యారు!

- కెపాసిటీకి మించి వడ్లు తీసుకున్నారు.
- అధికారులతో కలిసి వ్యవస్థను భ్రష్టు పట్టించారు!
- ఇక్కడ అక్రమంగా సంపాదించి పొరుగు రాష్ట్రాలలో వ్యాపారాలు మొదలు పెట్టారు.
- మిల్లర్ల మేతలో అధికారులకు వాటాలు పంచి ప్రసన్నం చేసుకున్నారు.
- దొంగలు దొంగలు కలిసి సివిల్ సప్లైని దోచుకు తిన్నారు.
- ఇంత కాలం మిల్లర్లకు అధికారుల సహకారం!







- మిల్లర్లు, అధికారులు కలిసి సివిల్ సప్లై ని పంచుకుతిన్నారు.

- జిల్లాల వారిగా భారీగా ఆస్తులు మూట గట్టుకున్నారు.




## చిన్న మిల్లర్లు చితికి పోయేలా పెద్ద మిల్లర్లు కుట్రలు చేశారు.

## చిన్న మిల్లర్ల చేతిలో మిల్లులే లేకుండా చేశారు.



## •అధికారులకు హైదరాబాద్‌లో ఆస్తులు.. జూబ్లీహిల్స్‌లో బంగళాలు.

## •ప్రజా ప్రభుత్వం బకాయిల వసూలు అనగానే గింజు కుంటుంన్నారు!

## •కేసులు అనగానే గంటల్లో కోట్లు చెల్లిస్తున్నారు. •ఇంత కాలం ప్రభుత్వాన్ని మోసం చేశారు.

## •ఇప్పుడు కట్టాల్సి వస్తే వాళ్ళ ఇంట్లో నుంచి కడుతున్నట్లు మొసలి కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఎలా సంపాదించామన్నది కాదు. ఎంత సంపాదించామన్నది బడా మిల్లర్లు బాగా వంట పట్టించుకున్నట్లున్నారు. ప్రభుత్వం ఇచ్చే వడ్లను ఏళ్ల తరబడి మింగుతూ కోట్లు కూడబెట్టుకున్నారు. కాని అదేంటో మేం నష్టపోయాం..అప్పుల పాలయ్యాం..అన్యాయమైపోయాం..ప్రభుత్వం నుంచి బిల్లులు కూడా రాకుండా బాద పడుతున్నామని మాట్లాడుతుంటారు. కాని అసలు నిజం అందరికీ తెలుసు. ముఖ్యంగా అదికారులకు తెలుసు. ప్రభుత్వానికి కూడా తెలుసు. ఇంత కాలం మిల్లర్లు ఎన్ని అబద్దాలు చెప్పినా ఊరుకున్నారు. ఎంత మోసం చేసినా చూసి చూడనట్లు వదిలేశారు. కాని పాపం పండే కాలం ఒకటి వుంటుంది. అది ఇప్పుడు వచ్చింది. దాంతో కుయ్యో! మెర్రో అని కథలు పడుతున్నారు. తప్పు చేసిన వారికి తన దాకా వస్తే గాని తెలియందంటారు. ఇప్పుడు సరిగ్గా మిల్లర్లకు మూడే టైం వచ్చింది. అంతే మొసలి కన్నీరు కారుస్తున్నారు. అసలు నిజాలు నేటి దాత్రి వద్ద అనేకం వున్నాయి. తెలంగాణ రాకముందు ఒక లెక్క..వచ్చిన తర్వాత ఒక లెక్క అనేది చాలా విచిత్రంగా వుంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో మిల్లులే సరిగ్గా లేవు. వున్నా అవి పెద్దగా పనిచేసింది లేదు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎక్కడ చూసినా మిల్లులే..మిల్లుల ముందు వడ్ల రాశులే. ఒక రకంగా చెప్పాలంటే మిల్లర్లు వద్దన్నా వడ్ల బస్తాలు మిల్లుల ముందు వేసి వెళ్లేవారు. దాంతో ఒక మిల్లు వున్న వాళ్లు రెండు మిల్లులు..రెండు మిల్లులున్నవాళ్లు మూడు మిల్లులు ఏర్పాటు చేసుకున్నారు. ఒకప్పుడు చిన్న మిల్లర్లే నేడు బడా మిల్లర్లయ్యారు. మిల్లర్ల యూనియన్లకు నాయకులయ్యారు. పాలకులకు మరింత దగ్గరయ్యారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు స్నేహితులయ్యారు. అధికారులతో స్నేహం చేయడం మొదలు పెట్టారు. వారికి లంచాల ఆశ చూపించారు. ఇక అప్పటి నుంచి బడా మిల్లర్లు ఆడింది ఆట, పాడింది పాటగా మార్చుకున్నారు. సుమారు ఎనమిది సంవత్సరాలుగా కోట్ల రూపాయలు బకాయిలు పడ్డారు. ఎంతగా అంటే అదికారులు మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేయలేనంత బిజీ అయిపోయారు. కళ్లు మూసి తెరిచేలోగా పంట చేతికి రావడం, ఆ వడ్లను మిల్లర్లకు పంపడానికే సమయం సరిపోయేది కాదు. అంతలా తెలంగాణలో వరి దిగుబడి మొదలైంది. ఇది అటు మిల్లర్లకు, ఇటు అదికారులకు వరమైపోయింది. రైతులకు మాత్రం పెద్దగా ఒరిగింది లేదు. ప్రభుత్వ ఖజానాకు రూపాయి చేరింది లేదు. ఓ వైపు ప్రభుత్వం అప్పులు చేసి, రైతులకు పండిన పంటకు ఒక్క రోజులో బ్యాంకుల్లో డబ్బు సమకూర్చుతూ వస్తోంది. మిల్లర్ల నుంచి వసూలు చేయడం ఆగిపోయింది. ఎప్పుడూ ఏదో ఒక సాకు చెప్పుతూ మిల్లర్లు తప్పించుకోవడం, అదికారులు సహకరించడం మొదలు పెట్టారు. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు వ్యవస్థను దివాళా తీయించారు. బకాయిలు కొండలా పేరుకుపోయాయి. చిన్న చిన్న మిల్లర్లనుంచి అదికారులు ముక్కు పిండి బకాయిలు వసూలు చేస్తూ వస్తున్నారు. ఓ 341 మంది బడా మిల్లర్లనుంచి బకాయిలు కొండలా పేరుకుపోతున్నా చూస్తూ ఊరుకున్నారు. వారికి సహకరిస్తూ పోయారు. దాంతో ఇచ్చిన వడ్లకు లెక్కలేకుండాపోయింది. అమ్ముకున్న బియ్యానికి లెక్క చెప్పాల్సిన పని లేకుండాపోయింది. అదికారులను ప్రసన్నం చేసుకోవడం, ఇచ్చిన వడ్లను అమ్ముకోవడం మిల్లర్లకు అలవాటైపోయింది. ప్రజా ప్రభుత్వం ఇంత కాలానికి దృష్టిపెట్టింది. ఎనమిదేళ్ల కాలంలో గత ప్రభ్యుతం చూసి, చూడకుండా వదిలేసింది. అందులో కూడా అనేక మతలబులున్నాయి. సిఎం. రేవంత్ సర్కారు మాత్రం ఉక్కుపాదం మోపుతోంది. నిన్నటి దాకా తినడం అలవాటైపోయిన మిల్లర్లు అసలు బాకాయిలే లేవన్నట్లు మాట్లాడుతున్నారు. బకాయిలు కట్టేందుకు పైసా లేదని బుకాయిస్తున్నారు. దాంతో సివిల్ సప్లై కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, విజిలెన్స్ అండ్ ఎంక్వైరీ కమీషనర్ చౌహాన్ రంగంలోకి దిగడంతో మిల్లర్లు గిలగిలాడిపోతున్నారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడైతే బకాయిల వసూలుకు రంగం సిద్దమౌతుందని తెలిసిందో అప్పటి నుంచి మిల్లర్లు కొత్త అవతారమెత్తుతున్నారు. మిల్లుల ద్వారా సంపాదించిన సంపాదనతో పొరుగు రాష్ట్రాలలో పెట్టుబడులు పెట్టారు. అలా అటు మహారాష్ట్ర సిరోంచి, ఇటు చత్తీస్‌ఘడ్, కర్నాకట రాష్ట్రంలోని బీదర్‌లలో పెద్దఎత్తున వ్యాపార సామ్రాజ్యాలు నెలకొల్పుకున్నారు. మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, బీదర్‌లలో పెద్ద పెద్ద మిల్లులు ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణ నుంచి వడ్లు తరలించి అక్కడ బియ్యం చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఇక కర్నాకట రాష్ట్రంలో పెద్దఎత్తున రియల్ వ్యాపారంలో అడుగు పెట్టారు. బెంగుళూర్ లో, ఆ సమీపంలో పెద్దపెద్ద విల్లాలు నిర్మాణం చేసుకున్నారు. ఆడుతూ పాడుతూ జీవితం గడుపుతున్నారు. బకాయిల వసూలుకు వచ్చే సరికి బికారీలమై పోయామని కుంటిసాకులు వెతుకుతున్నారు. గతంలో సమస్యలొచ్చినప్పుల్లా చిన్న చిన్న మిల్లర్ల నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లు చేయడం, అదికారులకు లంచాలు ముట్టజెప్పడం అలవాటు చేసుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఏకంగా వందల కోట్ల బకాయిలున్న మిల్లర్లను టార్గెట్ చేయడంతో చెల్లించేందుకు నానా యాతన పడుతున్నారు. చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తున్నారు. ఇక కుదరకపోవడంతో ఎక్కడ కేసులు నమోదు చేస్తారో అని భయపడి కొంత మంది దాక్కుంటున్నారు. కొంత మంది బకాయిలు చెల్లిస్తున్నారు. మిల్లులు సీజ్ చేస్తే మొదటికే మోసం వస్తుందని గ్రహించి బకాయిలు చెల్లిస్తున్నారు. నిన్నటిదాకా మమ్మల్ని కోసినా, కొట్టినా రూపాయి లేదని బీష్మించుకొని కూర్చున్న వారు, రూపాయి లేదంటూనే గంటలో కోట్లు సమకూర్చుతున్నారు. ప్రస్తుతం అరెస్టుల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ బడా మిల్లర్లకు సహకరించిన అదికారులను కూడా విచారిస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడు తున్నారు. అసలు ఉద్యోగులకు వచ్చే జీతమెంత? ప్రస్తుతం వాళ్లు నివాసం వుంటున్న ఇండ్ల లెక్కెంత? కొన్ని కోట్ల రూపాయల ఖరీదు చేసే విల్లాలో కొంత మంది ఉద్యోగులు విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు. వాటికి తోడు అనేక విల్లాలు కొనుగోలు చేసుకున్నారు. ఆస్థులు బారీగా కూడబెట్టుకున్నారు. ఉద్యోగులు సైతం అతిఖరీదైన కార్లలో తిరుగుతున్నారు. పెద్దపెద్ద వ్యాపారులకు తీసిపోనంత విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారు. అలా సివిల్ సప్లైయ్ శాఖను భ్రష్టు పట్టించారు. ఉద్యోగులపై ఏసిబి దాడులుండవు. దేశంలో అన్ని శాఖలపై ఏసిబి దాడులు వుంటాయి. కాని సివిల్ సప్లై శాఖ అదికారుల మీద మాత్రం దాడులు జరిగిన సందర్భం లేదు. కారణం వారిపై పిర్యాధులు చేసే వారు ఎవరూ వుండరు. మిల్లర్లు అదికారుల మీద పిర్యాధు చేసే అవకాశం అసలే వుండదు. మిల్లర్లు, ఉద్యోగులు కలిసే ఈ వ్యహరమంతా నడిపిస్తుంటారు. దాంతో ఉద్యోగులపై దాడులు చేసే పరిస్దితి ఏసిసికి రావడం లేదు. దాంతో ఉద్యోగులు మితిమీరిపో యారు. లంచాలకు బాగా అలవాటు పడిపోయారు. ఏ శాఖలో లేనంత అవినీతి సివిల్ సప్లైలో జరుగుతున్నా కంటికి కనిపించదు. చెవులకు వినిపించదు. అందుకే వ్యవస్థ సర్వనాశమైపోయింది. బకాయిలు కొండలా పెరుకుపోయాయి. ప్రభుత్వాలు మారినా ఉద్యోగుల్లో భయం లేదు. లంచాలు తీసుకుంటే ఇరుక్కుంటామన్న భయం లేదు. చిన్న చిన్న మిల్లర్లను ఉద్యోగులు వేదించినా, పెద్ద మిల్లర్లే మధ్య వర్తిత్వం చేస్తుంటారు. పెద్ద పెద్ద మిల్లర్లే చిన్న చిన్న మిల్లర్ల ముక్కుపిండి, వసూలు చేసి ఉద్యోగులకు అప్పగిస్తుంటారు. దాంతో ఉద్యోగులకు ఎలాంటి భయం వుండకుండాపోతోంది. ఒక వేళ చిన్న మిల్లర్లు పెద్ద మిల్లర్లకు ఎదురుతిరిగే పరిస్దితి అసలే వుండదు. మనుగడ కోసం పోరాటంలో చిన్న మిల్లర్లు చితికిపోతున్నా, పెద్ద మిల్లర్లు పట్టించుకోరు. చిన్న మిల్లర్లను చిదిమేసి వాళ్లను తరిమేయాలనే పెద్ద మిల్లర్లు చూస్తూ వుంటారు. దాంతో చిన్న మిల్లర్లు చిన్న చప్పుడు కూడా చేయకుండా పెద్ద మిల్లర్లు చేతిలో కీలుబొమ్మలై ఆడుతుంటారు. ఆటలో అరటిపండులై మిగిలిపోతుంటారు. ఇలా పెద్ద మిల్లర్లు, అదికారులు బాగ బతుకుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం బకాయిల వసూలు అనే సరికి చెల్లించేందుకు గిలగిలలాడుతున్నారు. సొమ్ములు లేకకాదు..ఇప్పటిదాకా దోచుకున్నదంతా మనదే అనుకొని దాచుకున్నారు. బకాయిలు చెల్లించాలంటే తెగ బాధపడిపోతున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక





మంగళవారం 04-08-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 114 రూ॥ 6.00


## విద్యార్థులపై కేసులు ముందుకు తీసుకెళ్లం

**సుప్రీంకోర్టుకు కేంద్రం హామీ.. ఆచరణలో చూపాలని ధర్మాసనం**



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

జంతర్‌మంతర్ విద్యార్థుల ఆందోళనల సందర్భంగా నమోదైన కేసులను ముందుకు తీసుకెళ్లబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కోర్టుకు ఇచ్చిన హామీని పూర్తిగా అమలు చేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇప్పటికే విద్యార్థులపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు కొనసాగుతాయని పేర్కొంది.



## మైనర్ బాలికపై కేసు ఉపసంహరణ దిశగా

**ప్రధాని క్షమాభావం తర్వాత ఢిల్లీ పోలీసుల నిర్ణయం**

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

నిరసనల సందర్భంగా ప్రధాని మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనర్ బాలికపై కేసును కొనసాగించబోమని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. బాలిక క్షమాపణ చెప్పడం, ఆమె మైనర్ అని నిర్ధారణ కావడం నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బాలికపై నమోదైన కేసు ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోంది.

## 'అత్యధిక మెజార్టీ హామీ ఇస్తేనే పోటీ'

**మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలపై రాజకీయ చర్చ**



నల్లగొండ, నేటిధాత్రి:

వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు హామీ ఇస్తేనే పోటీ చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. లేదంటే ఎన్నికల బరి నుంచి తప్పుకునేందుకూ సిద్ధమేనని చెప్పారు. ఆయన వ్యాఖ్యలు జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారగా, ఓటమి భయంతోనే ఈ వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ విమర్శించింది.

# నిమ్స్‌కు మరో అరుదైన ఘనత

**రెండున్నరేళ్లలో 1,000 రొబోటిక్ శస్త్రచికిత్సలు**

**వైద్య బృందాన్ని అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి.. 90 శాతానికి పైగా ఉచిత చికిత్సలపై ప్రశంసలు**



హైదరాబాద్, నేటిధాత్రి :

రాష్ట్ర ప్రభుత్వ వైద్య రంగంలో మరో కీలక మైలురాయిగా నిమ్స్ ఆస్పత్రి రెండున్నరేళ్లలో 1,000 రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేసింది. ఈ ఘనతపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందాన్ని అభినందించారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని సీఎం పేర్కొన్నారు. నిమ్స్‌లో నిర్వహించిన రొబోటిక్ శస్త్రచికిత్సల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం విశేషమని ప్రశంసించారు.

ఇటీవలే 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు పూర్తి చేసి మరో మైలురాయిని చేరుకున్న నిమ్స్, ఇప్పుడు 1,000 రొబోటిక్ సర్జరీలు పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ వైద్యరంగంలో కొత్త రికార్డు సృష్టించిందన్నారు. భవిష్యత్తులో కూడా నిమ్స్ మరిన్ని వైద్య విజయాలు సాధించి దేశంలోనే ఆదర్శ వైద్య సంస్థగా నిలవాలని సీఎం ఆకాంక్షించారు.

## వైద్య బృందాన్ని అభినందించిన మంత్రి దామోదర

హైదరాబాద్, నేటిధాత్రి:

నిమ్స్ ఆస్పత్రి రెండున్నరేళ్లలో 1,000 రొబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి చేసి మరో మైలురాయి సాధించింది. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవల విస్తరణలో నిమ్స్ ముందంజలో ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు



పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల ఘనత సాధించడం విశేషమన్నారు.

ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ శస్త్రచికిత్సల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉచితంగా నిర్వహించినట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ తెలిపారు.

# నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్

**ఉద్యోగ హామీలను విస్మరించారు.. 20 వేల ఖాళీలు ఉంటే 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఎందుకు?: కేటీఆర్**

- ఉద్యోగాల భర్తీ పేరుతో ఆటలాడుకున్నారు
- నిరుద్యోగ నియామకాలు, భృతి హామీల విస్మరణ
- యువత ఆందోళనలను పట్టించుకోని కాంగ్రెస్
- మీడియా సమావేశంలో మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, యూత్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ యువతకు అనేక హామీలు ఇచ్చినా వాటిని నెరవేర్చలేదని విమర్శించారు.

రాష్ట్రంలో సుమారు 20 వేల పోలీసు ఉద్యోగాల ఖాళీలు ఉన్నప్పటికీ 7,437 పోస్టులకే నోటిఫికేషన్ విడుదల చేయడం నిరుద్యోగులకు అన్యాయమని కేటీఆర్ పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీలో జాప్యం కారణంగా వేలాది మంది యువత



అవకాశాలు కోల్పోతున్నారని, దీనివల్ల నిరాశలో ఉన్న అభ్యర్థులు తీవ్ర నిర్ణయాలు తీసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వం బాధ్యతాయుతంగా స్పందించాల్సిన అవసరం ఉందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ఈ అంశంపై స్పందించాలని కోరారు. ఇటీవల ఖమ్మంలో ఓ అభ్యర్థి ఆత్మహత్యాయత్నం ఘటనను ప్రస్తావించిన కేటీఆర్, ఆ యువకుడు రాసిన లేఖలో ప్రభుత్వంపై తీవ్ర ఆవేదన వ్యక్తమైందన్నారు. నిరుద్యోగుల ఆవేదనను ప్రభుత్వం గుర్తించి వెంటనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎన్నికల హామీలైన ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి తదితర అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని, ప్రచార సభల్లోనే కాకుండా శాసనసభలో ఇచ్చిన హామీలకైనా ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్నికల సమయంలో యువతను ఆకర్షించి అనంతరం విస్మరిస్తున్నాయని విమర్శించారు.

మీడియా సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఖాళీ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఎంపీ వద్దిరాజు రవిచంద్ర డిమాండ్**

హైదరాబాద్, నేటిధాత్రి:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చిన ఉద్యోగ హామీలు అమలు కాలేదని విమర్శించారు.

జాబ్ క్యాలెండర్ ప్రకటించినప్పటికీ నోటిఫికేషన్లు విడుదల కాకపోవడం దురదృష్టకరమన్నారు. ఖమ్మం జిల్లా యువకుడు వేణుకుమార్ ఆత్మహత్యాయత్నం బాధాకరమని, ఆయనకు మెరుగైన వైద్యం అందించి పక్కా ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



రాష్ట్రంలో పోలీసు శాఖతో పాటు పలు విభాగాల్లో వేలాది ఖాళీలు ఉన్నప్పటికీ నియామకాలు చేపట్టడం లేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసి అన్ని ఖాళీ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. యువత ఆత్మహత్యలకు పాల్పడకుండా ధైర్యంగా ఉండాలని, బీఆర్ఎస్ అండగా ఉంటుందని రవిచంద్ర పేర్కొన్నారు.



# డేటా ఆధారిత పాలనకే ప్రాధాన్యం

- రియల్‌టైమ్ గవర్నెన్స్‌ను మరింత బలోపేతం చేయాలి: సీఎం చంద్రబాబు
- అదనంగా రూ.4,597 కోట్ల పన్నుల వాటా.. కేంద్రానికి కృతజ్ఞతలు

అమరావతి, నేటిధాత్రి :

రాష్ట్ర పరిపాలనలో అన్ని శాఖలు డేటా ఆధారిత నిర్ణయాలకే ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్‌టీజీఎస్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రియల్‌టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరు, డేటా ఆధారిత పాలన, శాఖల మధ్య సమాచార సమన్వయంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందేలా వ్యవస్థను మరింత సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాల్లో డేటా వినియోగాన్ని పెంచడంతో పాటు అన్ని శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో పాటు ఐటీ, ఆర్‌టీజీఎస్, వ్యవసాయం, మున్సిపల్, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అదనంగా రూ.4,597 కోట్ల పన్నుల వాటా విడుదల చేయడంపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. సాధారణ నెలవారీ కేటాయింపుతో పాటు అదనపు నిధులు విడుదల చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం నుంచి సకాలంలో నిధులు అందడం వల్ల రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతమవుతాయని, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుకు బలం చేకూరుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర–రాష్ట్ర సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నిరుద్యోగుల నిరసన



- ఇందిరాపార్క్ వద్ద మెరుపు ధర్నా.. 19 వేల ఖాళీలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్
- వయోపరిమితి పెంచాలని.. దరఖాస్తు రుసుము తగ్గించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిరుద్యోగ యువత సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద మెరుపు ధర్నా

04లో



- ఉజ్జయిని రంగంలో మాతంగి భవిష్యవాణి.. లాల్‌దర్వాజ బోనాలకు సర్వం సిద్ధం
- జోగినిల ఆందోళనతో ఆలయం వద్ద ఉద్రిక్తత.. గుర్తింపు కార్డులపై ప్రభుత్వం సానుకూల సంకేతాలు

# కుంభవృష్టి.. అప్రమత్తంగా ఉండాలి'

హైదరాబాద్, నేటిధాత్రి: :

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవం చివరి ఘట్టమైన 'రంగం' కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాతంగి స్వర్ణలత ఈ ఏడాది కుంభవృష్టి వర్షాలు, అగ్నిప్రమాదాలు, ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాజంలో పెరుగుతున్న అనైతిక ఘటనలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్మాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. వేలాది మంది భక్తులు రంగం కార్యక్రమాన్ని తిలకించగా, అనంతరం అమ్మవారిని అంబారిపై ఊరేగించారు.

### జోగినిల ఆగ్రహం.. ఆలయం వద్ద ఉద్రిక్తత

బోనాల సందర్భంగా తమను అవమానించారని ఆరోపిస్తూ జోగినిలు ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద ఆందోళన చేపట్టారు. పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం చోటుచేసుకోగా, బ్యారికేడ్లు తొలగించుకుని





ఆలయంలోకి ప్రవేశించారు. ఈ పరిణామాలతో రంగం కార్యక్రమం కొంతసేపు ఆలస్యంగా ప్రారంభమైంది. మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ అధికారులు జోగినిలతో చర్చించి ఆందోళన విరమింపజేశారు.

### జోగినిలకు గుర్తింపు.. ప్రభుత్వ హామీ

లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి బోనాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించే అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో కో–ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# హైడ్రాకు నగర వాసుల మద్దతు

**కాలనీ సంక్షేమ సంఘాల భారీ ర్యాలీలు.. రాష్ట్ర ప్రభుత్వానికి సంఘీభావం**











## హైడ్రా కొనసాగించాలని నినాదాలు.. కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు మద్దతు

హైదరాబాద్, నేటిధాత్రి:

నగర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాకు మద్దతుగా ఆదివారం నగరంలోని పలు కాలనీ సంక్షేమ సంఘాలు భారీ ర్యాలీలు నిర్వహించాయి. మధురానగర్, శ్రీనివాస్‌నగర్, అమీర్‌పేట పరిసరాల్లో జరిగిన ఈ ర్యాలీల్లో పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొని హైడ్రా కొనసాగించాలని, నగరంలోని చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చేపడుతున్న చర్యలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

గొలుసుకట్టు చెరువుల పరిరక్షణ, వరదల నివారణ, ప్రభుత్వ భూముల సంరక్షణ లక్ష్యంగా హైడ్రా చేపడుతున్న కార్యక్రమాలను సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్వాగతించారు. సామాజిక మాధ్యమాల్లో హైడ్రాపై వస్తున్న విమర్శలను ఖండిస్తూ తమ మద్దతు వీడియోలు, వినతిపత్రాలను హైడ్రా అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు.

ర్యాలీల్లో శ్రీనివాస్‌నగర్ వెస్ట్ సంక్షేమ సమితి, వెంగల్‌రావునగర్ సంక్షేమ సమితి, మధురానగర్ కాలనీ సభ్యులు, మోతీనగర్ సంక్షేమ సమితి, రాజీవ్‌నగర్, సిద్ధార్థనగర్, సాయి సారథి నగర్, జయప్రకాశ్‌నగర్, ఇంజినీర్స్ కాలనీ తదితర సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రశంసలు

హైడ్రా ఏర్పాటైన రెండేళ్లలో సుమారు 3,325 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడడం, నగరంలోని చెరువుల పునరుద్ధరణ చేపట్టడం సాధారణ విషయం కాదని కాలనీవాసులు పేర్కొన్నారు. తొలి విడతలో ఆరు, రెండో విడతలో 14 చెరువులను

# హైడ్రాకు నగర వాసుల మద్దతు

## కాలనీ సంక్షేమ సంఘాల భారీ ర్యాలీలు.. రాష్ట్ర ప్రభుత్వానికి సంఘీభావం







### హైడ్రా కొనసాగించాలని నినాదాలు.. కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు మద్దతు

హైదరాబాద్, నేటిధాత్రి:

నగర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాకు మద్దతుగా ఆదివారం నగరంలోని పలు కాలనీ సంక్షేమ సంఘాలు భారీ ర్యాలీలు నిర్వహించాయి. మధురానగర్, శ్రీనివాస్‌నగర్, అమీర్‌పేట పరిసరాల్లో జరిగిన ఈ ర్యాలీల్లో పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొని హైడ్రా కొనసాగించాలని, నగరంలోని చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చేపడుతున్న చర్యలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

గొలుసుకట్టు చెరువుల పరిరక్షణ, వరదల నివారణ, ప్రభుత్వ భూముల సంరక్షణ లక్ష్యంగా హైడ్రా చేపడుతున్న కార్యక్రమాలను సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్వాగతించారు. సామాజిక మాధ్యమాల్లో హైడ్రాపై వస్తున్న విమర్శలను ఖండిస్తూ తమ మద్దతు వీడియోలు, వినతిపత్రాలను హైడ్రా అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు.





ర్యాలీల్లో శ్రీనివాస్‌నగర్ వెస్ట్ సంక్షేమ సమితి, వెంగల్‌రావునగర్ సంక్షేమ సమితి, మధురానగర్ కాలనీ సభ్యులు, మోతీనగర్ సంక్షేమ సమితి, రాజీవ్‌నగర్, సిద్ధార్థనగర్, సాయి సారధి నగర్, జయప్రకాశ్‌నగర్, ఇంజినీర్స్ కాలనీ తదితర సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

#### ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రశంసలు

హైడ్రా ఏర్పాటైన రెండేళ్లలో సుమారు 3,325 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడడం, నగరంలోని చెరువుల పునరుద్ధరణ చేపట్టడం సాధారణ విషయం కాదని కాలనీవాసులు పేర్కొన్నారు. తొలి విడతలో ఆరు, రెండో విడతలో 14 చెరువులను పునరుద్ధరించడం ద్వారా పలు ప్రాంతాల్లో వరద ముప్పు తగ్గిందని వారు అభిప్రాయపడ్డారు.

#### అమీర్‌పేటలో వరద సమస్యకు పరిష్కారం

గతంలో ఐదు సెంటీమీటర్ల వర్షానికే అమీర్‌పేటతో పాటు పరిసర కాలనీలు నీటమునిగేవని స్థానికులు గుర్తు చేశారు. మెట్రో స్టేషన్ సమీపంలోని పైపులైన్లు చెత్తతో మూసుకుపోవడమే ఇందుకు కారణమని గుర్తించి, జీహెచ్‌ఎంసీ, ఇరిగేషన్, జలమండలి శాఖల సమన్వయంతో హైడ్రా వారం రోజుల్లో ఆరు పైపులైన్లను శుభ్రపరచి వరద ముప్పును తొలగించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఈ ప్రాంతాన్ని సందర్శించి సమస్య పరిష్కారానికి సూచనలు చేయడం, ప్యాట్నీ నాలా విస్తరణతో పరిస్థితి మెరుగుపడిందని వివరించారు.

#### హైడ్రా కొనసాగించాలని డిమాండ్

పర్యావరణహిత నగర నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తమ పూర్తి సహకారం ఉంటుందని కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. హైడ్రాను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించాలని, కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలో చేపడుతున్న కార్యక్రమాలకు నగర ప్రజల మద్దతు ఉంటుందని ప్రకటించారు. అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు కొనసాగించి చెరువులు, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## భారత్ మెస్‌కు వెళ్లే జాయింట్ ప్యాసేజ్‌ను కాపాడాలని

# జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌కు వినతి





వరంగల్, నేటిధాత్రి:

వరంగల్ నగరంలోని భారత్ మెస్‌కు వెళ్లే జాయింట్ ప్యాసేజ్‌ను పరిరక్షించి, భవన నిర్మాణ అనుమతులపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ భారత్ మెస్ యాజమాన్యం సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించింది. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, గత 30 సంవత్సరాలుగా భారత్ మెస్ నిర్వహిస్తున్నామని, మెస్‌కు వెళ్లే దారి 1957 నాటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో జాయింట్ ప్యాసేజ్ (ఉమ్మడి దారి)గా నమోదై ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ దారిని ప్రైవేట్ స్థలంగా పేర్కొంటూ గేటు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను అడ్డుకోవడం వల్ల వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీంతో తమ వ్యాపారం తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే, 18 అడుగుల వెడల్పు గల గల్లీ/జాయింట్ ప్యాసేజ్ వద్ద భవన నిర్మాణానికి ఏ నిబంధనల ప్రకారం మున్సిపల్ అనుమతులు మంజూరయ్యాయనే అంశంపై సందేహాలు ఉన్నాయని, బిల్డింగ్ పర్మిషన్, ఆమోదించిన ప్లాన్, రెవెన్యూ రికార్డులు, 1957 నాటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలని కోరారు.

జాయింట్ ప్యాసేజ్‌కు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు మంజూరై ఉంటే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కమిషనర్‌ను భారత్ మెస్ యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

# జక్కి అశోక్ కుటుంబానికి రూ.2.01 లక్షల సాయం

### -స్నేహితుల దినోత్సవం సందర్భంగా అండగా నిలిచిన బీటెక్ మిత్రులు



వరంగల్, నేటిధాత్రి.

వరంగల్ కాశీబుగ్గ 20వ డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జక్కి అశోక్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు, కిట్స్ కళాశాల బీటెక్ మిత్రులు అండగా నిలిచారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా సోమవారం రూ. 2.01 లక్షల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. గత నెలలో కూడా ఇదే మిత్రబృందం రూ. 75 వేల సాయం చేసింది.

తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అశోక్ దళిత బంధు పథకం ద్వారా సిమెంట్ దుకాణం నిర్వహించేవారు. అనంతరం వ్యాపారంలో ఎదురైన ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనస్థాపానికి గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

అమెరికాలో ఉన్న స్నేహితులు, కిట్స్ కళాశాల బీటెక్ క్లాస్‌మేట్స్, స్థానిక మిత్రులు కలిసి విరాళాలు సేకరించి ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. అశోక్ భార్య, కుమారుడికి భవిష్యత్తులోనూ అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో బీటెక్ మిత్రులు, కాశీబుగ్గ చిన్ననాటి స్నేహితులు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఆర్టీఏ సభ్యుడు గోరంటల మనోహర్, రామకృష్ణ, చల్లా వేణుగోపాల్, ఊరుగొండ రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. సహాయం అందించిన వారందరికీ అశోక్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్పొరేట్ స్కూళ్లలో నిబంధనలు అమలవుతున్నాయా?

## భారీ ఫీజులు ఫీజులకు తగిన నాణ్యమైన విద్య ఎక్కడ?

- అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారా? కార్పొరేట్ స్కూళ్లపై ప్రశ్నలు
- ప్రైవేటు విద్యలో పారదర్శకత ఎక్కడ?
- కార్పొరేట్ స్కూళ్లపై పెరుగుతున్న సందేహాలు.. తనిఖీలకు విద్యాశాఖ సిద్ధం





మంచిర్యాల, నేటిధాత్రి :

మంచిర్యాల జిల్లా కేంద్రంలో కొన్ని కార్పొరేట్ పాఠశాలల పనితీరుపై తల్లిదండ్రులు,ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.భారీ ఫీజులు వసూలు చేస్తూ,నాణ్యమైన విద్య అందించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ముఖ్యంగా తగిన అర్హతలు,శిక్షణ లేని ఉపాధ్యాయులతో బోధన చేపడుతున్నారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులు టిటిసి లేదా బీఈడ్ అర్హతతో పాటు టెట్ అర్హత సాధించి ఉండాలి.అయితే జిల్లాలోని అన్ని కార్పొరేట్ పాఠశాలల్లో ఈ నిబంధనలు పూర్తిగా అమలవుతున్నాయా?అర్హత కలిగిన ఉపాధ్యాయుల వివరాలు విద్యాశాఖ వద్ద ఉన్నాయా?అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అడ్మిషన్ల సమయంలో ఆకర్షణీయమైన ప్రకటనలు,అత్యాధునిక విద్య,ప్రత్యేక శిక్షణ,ఒలింపియాడ్,టెక్నో వంటి పేర్లతో ప్రచారం చేస్తూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.అయితే ఆ స్థాయిలో విద్యా ప్రమాణాలు,మౌలిక వసతులు,అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమిస్తున్నారా అనే అంశంపై సరైన పర్యవేక్షణ కనిపించడం లేదని అంటున్నారు.విద్యార్థి సంఘాలు పుస్తకాలు,మెటీరియల్ విక్రయాలు,ఫీజుల అంశాలపై స్పందిస్తున్నప్పటికీ,పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారా?ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా?విద్యార్థులకు హామీ ఇచ్చిన సౌకర్యాలు అందుతున్నాయా?వంటి అంశాలపై పెద్దగా దృష్టి సారించడం లేదనే విమర్శలు ఉన్నాయి.ప్రతి పాఠశాలలో గుర్తింపు (రికగ్నిషన్),ప్రభుత్వ అనుమతులు,ఫీజుల వివరాలు,ఉపాధ్యాయుల అర్హతలు,ఇతర అవసరమైన సమాచారాన్ని నోటీస్ బోర్డుపై తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.ఈ అంశంపై సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు కూడా మరింత చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



### ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అమలు కావాలి

### టీవీవీయూ రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్

జిల్లాలోని ప్రతి పాఠశాల ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని టీవీవీయూ రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ అన్నారు.అడ్మిషన్ సమయంలో తల్లిదండ్రులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఒలింపియాడ్,టెక్నో వంటి పేర్లతో ప్రచారం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలు అందుకు తగ్గ అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.



### అన్ని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహిస్తాం

### ఇంచార్జ్ డీఈఓ (అదనపు కలెక్టర్) చంద్రయ్య

అగస్టు నెలలో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని ఇంచార్జ్ డీఈఓ, అదనపు కలెక్టర్ చంద్రయ్య తెలిపారు.నిబంధనలు పాటించని పాఠశాలలకు ముందుగా నోటీసులు జారీ చేసి, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

### చర్యలు తీసుకోవాలని డిమాండ్

జిల్లాలో నిబంధనలు పాటించని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్న తల్లిదండ్రుల పరిస్థితిని ఆసరాగా చేసుకుని అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.కొన్ని పాఠశాలల అనుమతులు,నిర్వహణ విధానంపైనా అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో విద్యాశాఖ సమగ్ర తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# వరల్డ్ రికార్డ్ సాధించిన సిరిసిల్ల నేతన్న..

### - 170 నిమిషాల్లో అగ్గిపెట్టెలో పట్టే చీర తయారీ



సిరిసిల్ల, నేటిధాత్రి:

సిరిసిల్ల నేతన్న మరో అద్భుతాన్ని ఆవిష్కరించాడు. కేవలం 170 నిమిషాల్లోనే చీరను తయారుచేసి రికార్డ్ సృష్టించాడు . పూర్తిగా మగ్గం పైనే ఈ చీరను నేసి.. ఆశ్చర్య పరిచాడు. ఐదున్నర మీటర్ల పొడవుతో తయారు చేశాడు. తయారు చేసిన చీరను అగ్గి పెట్ట లో..పెట్టి.. తన కళా నైపుణ్యాన్ని చాటి చెప్పాడు.

రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ ఈ అద్భుతాన్ని ఆవిష్కరించాడు. సాంప్రదాయ చేనేత మగ్గంపై కేవలం (2 గంటల 50 నిమిషాల్లో) 5.5 మీటర్ల పొడవు, 45 అంగుళాల వెడల్పు గల పూర్తి చేనేత చీరను నేశారు. అనంతరం అదే చీరను ప్రత్యేకమైన నైపుణ్యంతో, 12 సెం.మీ. పొడవు, 6.5 సెం.మీ. వెడల్పు, 2.5 సెం.మీ. ఎత్తు గల అగ్గిపెట్టెలో ఇమిడే విధంగా ప్రదర్శించారు. ఇంత పెద్ద చీరను అవలీలగా అగ్గిపెట్టెలో పెట్టాడు. పూర్తిగా మగ్గం ద్వారానే చీరను తయారు చేశాడు. ఎలాంటి విశ్రాంతి తీసుకోకుండా.. ఈ చీరను రూపొందించారు. సహజంగా.. ఒక చీరను తయారు చేయాలంటే, మూడు నుంచి నాలుగు రోజుల సమయం పడుతుంది. కానీ. ఈయన మాత్రం మూడున్నర గంటల్లోనే చీరను తయారు చేశాడు. ఇలాంటి రికార్డు ఎవరు చేయలేదు. హరి ప్రసాద్.. ఈ రికార్డు కోసం సంవత్సరం పాటు ప్రాక్టీస్ చేశారు.

దీంతో ఎలాంటి అలసట లేకుండా, పూర్తిగా ఏకాగ్రతతో ఈ చీరను తయారు చేశారు. చీర తయారు చేస్తున్న సమయంలో స్థానికులు పెద్ద ఎత్తున వచ్చి తిలకించారు. చీర తయారీ తర్వాత అతన్ని అభినందించారు. ఆగస్టు 7న చేనేత దినోత్సవ సందర్భంగా.. రికార్డు నెలకొల్పారు. తోటి నేత కార్మికులు అభినందించారు.

భారతీయ చేనేత సంప్రదాయానికి, తెలంగాణ చేనేత కళాకారుల నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తుందని హరి ప్రసాద్ చెబుతున్నారు . చేనేత రంగానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావడం, యువతలో చేనేతపై ఆసక్తి పెంపొందించడం కోసం ఈ రికార్డు నెలకొల్పినట్లు తెలుపుతున్నారు. సిరిసిల్ల నేతన్నల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు.

# నిరుద్యోగుల నిరసన

- ఇందిరాపార్క్ వద్ద మెరుపు ధర్నా.. 19 వేల ఖాళీలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్
- వయోపరిమితి పెంచాలని.. దరఖాస్తు రుసుము తగ్గించాలని విజ్ఞప్తి



హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిరుద్యోగ యువత సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద మెరుపు ధర్నా నిర్వహించింది. ఇటీవల ప్రకటించిన 7,437 పోలీసు పోస్టుల నోటిఫికేషన్ సరిపోదని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు 19 వేల పోస్టుల భర్తీకి సమగ్ర నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నోటిఫికేషన్ విడుదలలో జరిగిన జాప్యం వల్ల వేలాది మంది అభ్యర్థులు వయోపరిమితి దాటిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలకు అర్హత కోల్పోయిన వారికి న్యాయం చేయాలంటే వయోపరిమితిని పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కానిస్టేబుల్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితిని 36 సంవత్సరాలకు, ఎస్ఐ పోస్టులకు 38 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు రుసుమును కూడా తగ్గించాలని కోరారు.

తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నిరుద్యోగులు హెచ్చరించారు. పోలీసు నియామకాల్లో పారదర్శకత పాటిస్తూ నిరుద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు మధుసూదన్ గౌడ్, శ్రీకాంత్, వీరేష్, కరుణాకర్, శ్రీకాంత్ రాథోడ్‌తో పాటు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# డిజిటల్ సేవలకు మరింత బలం

- మీ సేవ కేంద్రాల ఆధునీకరణకు కార్యాచరణ.. ప్రపంచ బ్యాంక్‌తో కీలక చర్చలు
- రూ.2,000 కోట్ల పెట్టుబడుల ప్రాజెక్టులపై దృష్టి.. టీ-ఫైబర్ పనులు వేగవంతం చేయాలని సీఎస్ ఆదేశం

హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రంలో మీ సేవ కేంద్రాలను మరింత పటిష్టపరిచి ప్రజలకు అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రపంచ బ్యాంక్ డిజిటల్ ఆసియా-పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందంతో ఆయన సమావేశమయ్యారు.డిజిటల్ ఇండియా--వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధనలో భాగంగా మీ సేవ కేంద్రాల ఆధునీకరణ, భారత్ ఫ్యూచర్ సిటీలో డేటా సెంటర్ల ఏర్పాటు, కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, యువతకు ఐటీ ఆధారిత ఉపాధి అవకాశాల విస్తరణపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ గవర్నెన్స్ సంస్కరణలను ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు అభినందించారు.

డిజిటల్ సామర్థ్యాల పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజా సేవల నాణ్యత మెరుగుదల, డేటా గవర్నెన్స్ రంగాల్లో ప్రపంచ బ్యాంక్ అందించగల సాంకేతిక సహకారం, అంతర్జాతీయ ఉత్తమ విధానాలపై ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. డిజిటల్ రంగంలో పెట్టుబడులకు తెలంగాణ, హర్యానా రాష్ట్రాలు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంటూ, సుమారు రూ. 2,000 కోట్ల పెట్టుబడుల కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం టీ-ఫైబర్ ప్రాజెక్టు పురోగతిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించిన సీఎస్, గ్రామీణ-పట్టణ ప్రాంతాల్లో బ్రాడ్‌బ్యాండ్ విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి, సేవల విస్తరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, వివిధ శాఖల మధ్య సమన్వయంతో ప్రాజెక్టు అమలును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

## శివాలయానికి రూ.50,116 విరాళం



**చిట్యాల,నేటిధాత్రి:** మండలంలోని నవాబుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి బిళ్ళ భగవాన్‌రెడ్డి దంపతులు రూ.50,116 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్‌రెడ్డి, మండల రాఘవరెడ్డి, బిళ్ళ సత్యనారాయణరెడ్డి, సర్వ శరత్, కొక్కుల సారంగం, వలబోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో రిషిత వర్మకు ప్రతిభ

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన బి. రిషిత వర్మ నీట్--2026లో ప్రతిభ కనబరిచింది. ఆల్ ఇండియా ర్యాంక్ 88,276, తెలంగాణ రాష్ట్ర ర్యాంక్ 1,239 సాధించి వైద్య విద్యకు అర్హత పొందింది.



వ దో తరగతిలో 10 జీపీఏ, ఇంటర్మీడియట్‌లో 977 మార్కులు సాధించిన రిషిత విజయానికి క్రమశిక్షణతో కూడిన చదువు, తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహమే కారణమని తెలిపింది. ఆమె విజయంపై కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## వారం గడిచినా స్పందన లేదు..

### చలివాగు వంతెనపై నిర్లక్ష్యం కొనసాగుతోంది

**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణ శివారులోని చలివాగు వంతెన దుస్థితిపై గత వారం వార్త ప్రచురించినప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికీ స్పందించకపోవడం స్థానికుల్లో ఆగ్రహానికి దారితీసింది.


చలివాగు వంతెనపై భద్రతా లోపాలు..
భయాందోళనలో వాహనదారులు..

వంతెనపై పలు చోట్ల రక్షణ గోడలు విరిగిపోవడంతో ప్రతిరోజూ వందలాది వాహనదారులు ప్రాణాలను పణంగా పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. వర్షాకాలంలో ప్రమాదాల ముప్పు మరింత పెరిగినా దెబ్బతిన్న రక్షణ గోడల మరమ్మతులు చేపట్టకపోవడంతో పాటు హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు కూడా ఏర్పాటు చేయలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ వంతెనపై విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నందున వెంటనే మరమ్మతులు చేపట్టి, రక్షణ గోడలను పునర్నిర్మించి, భద్రతా చర్యలు పూర్తి చేయాలని స్థానికులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



## స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహణ



**వనపర్తి, నేటిధాత్రి:** స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వాసవి వనిత క్లబ్ వనపర్తి గోల్డ్ ఆధ్వర్యంలో ఎకో పార్కులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని స్నేహబంధం విలువను గుర్తుచేసుకున్నారు. ఆటలు, తాంబోలా కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. స్నేహం జీవితంలో అత్యంత విలువైన బంధమని క్లబ్ అధ్యక్షురాలు కొంపల రజిత పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాపిశెట్టి రాధిక, కోశాధికారి కటకం ప్రశాంతితో పాటు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం: ముల్తానీ

**జహీరాబాద్, నేటిధాత్రి:** సీఎం రిలీఫ్ ఫండ్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమైన పథకమని డీసీసీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముల్తానీ అన్నారు. ఝరాసంగం మండలం మాచునూర్‌లో లబ్ధిదారురాలు పెద్దగుల్ల భాగ్యమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రాన్ని ఆయన అందజేశారు.



ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలు చేయించుకోలేని నిరుపేదలకు ఈ పథకం ద్వారా అందుతున్న సాయం ఆశాకిరణంగా మారిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శశికళ నరసింహ, మేతారి విద్యాసాగర్, వార్డు సభ్యులు మైనుద్దీన్, అశోక్, రాణమ్మ, శాంతప్ప, యువ కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పంటల తెగుళ్లపై రైతులకు అవగాహన



**చిట్యాల, నేటిధాత్రి:** మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలో మిర్చి, పసుపు, పత్తి, వరి పంటల్లో వచ్చే తెగుళ్ళ, పురుగుల నివారణపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాస్త్రవేత్త టి.ఆర్.వి.కె. మోహన్‌రెడ్డి సమగ్ర సస్యరక్షణ విధానాలు వివరించారు. మిరపలో నల్ల తామర పురుగు నివారణకు రసాయనాల వినియోగాన్ని తగ్గించి వేపనూనె, బవేరియా బాసియానా, జిగురు అట్టల వినియోగాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి, క్లస్టర్ సన్నీ, దువ్వాసి నరసయ్య, చాడసమిరెడ్డి, కంచర్ల కిష్టయ్య, నాబార్డ్ ప్రతినిధులు, ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

## వర్షాలు మొదలయ్యాయి.. పారిశుద్ధ్యం ఎక్కడ?

### గ్రామాల్లో నిల్వ నీరు.. ముందస్తు చర్యలు కరువు...

**పరకాల, నేటిధాత్రి:** వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ పరకాల మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రధాన వీధులు, మురుగు కాలువల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండడం, చెత్త కుప్పలు తొలగించకపోవడం వల్ల అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. కాలువల్లో పూడిక, చెత్త పేరుకుపోవడంతో మురుగు నీరు రహదారులపైకి చేరుతుండగా, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్లీచింగ్ చల్లడం, క్రిమిసంహారక మందుల పిచికారీ, ఫాగింగ్ వంటి నివారణ చర్యలు కూడా ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాల నివారణకు నిల్వ నీటిని తొలగించడం, కాలువలను శుభ్రపరచడం, చెత్తను క్రమం తప్పకుండా సేకరించడం వంటి చర్యలను తక్షణమే చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలం ముగిసే వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యాచరణతో అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## భూక్యారం తండాలో రూ.17 లక్షల సీసీ రోడ్ల పనుల ప్రారంభం

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలం భూక్యారం తండా గ్రామపంచాయతీలో రూ.17 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ జాటోత్ సోమీ ప్రారంభించారు.



ఈ నిధులను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మంజూరు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దళారుల మాటలు నమ్మి ఎవరూ డబ్బులు ఇవ్వవద్దని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇళ్లు మంజూరు అవుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లాకావత్ ఖండియా, జాటోత్ రమేష్, భూక్య శ్రీనివాస్, యాకూబ్, జాటోత్ సంతోష్, భూక్య వెంకన్న, అంగన్‌వాడీ టీచర్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన

**భూపాలపల్లి, నేటిధాత్రి:** సోమనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ రామ ఉమా దేవేందర్, ఉపసర్పంచ్ రాజయ్య పాల్గొన్నారు.



పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు ఇవ్వాలని, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని, అనంతరం అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లులకు సూచించారు. కార్యక్రమంలో అన్నప్రాసన నిర్వహించి, హెచ్‌ఎం రాజు, పంచాయతీ కార్యదర్శి అనిల్, అంగన్‌వాడీ టీచర్ తిరుమల, ఆశా వర్కర్ రమాదేవి, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## ఈనెల 9న బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ జాతర



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ దేవాలయంలో ఈనెల 9న నిర్వహించనున్న ఆషాఢ మాస బోనాల జాతర వాల్ పోస్టర్‌ను ఆలయ కమిటీ సభ్యులు సోమవారం విడుదల చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులు బోనాలు సమర్పించుకోవచ్చని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య శిబిరం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆలయ కమిటీ పేర్కొంది. కార్యక్రమంలో అధ్యక్షుడు జక్కుల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎం. సత్యనారాయణతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ధర్నా

**భూపాలపల్లి, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు, ముఖ్యంగా ఎస్సీ చేవెళ్ల డిక్లరేషన్‌లోని హామీలను వెంటనే అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లావణ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అభయహస్త పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు అందజేయాలని, అసైన్డ్




భూములకు పూర్తి హక్కులు కల్పించాలని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పేదలకు ఇంటి స్థలాల పట్టాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఎస్సీ సబ్‌ప్లాన్ పునరుద్ధరణ, బెల్ట్ షాపుల నియంత్రణ, పారిశ్రామిక రుణాల సబ్సిడీ విడుదల, పోడు సాగు చేస్తున్న దళితులకు భూ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాచపల్లి భద్రయ్య, వైకుంఠం లక్ష్మయ్య, సమ్మక్క, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## గొర్లవీడులో తల్లిపాల వారోత్సవాలు

**భూపాలపల్లి,నేటిధాత్రి:** అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా భూపాలపల్లి రూరల్ మండలం గొర్లవీడు అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ మందల సరోజన ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ మందల లావణ్య మాట్లాడుతూ పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు



పట్టించాలని, తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. అనంతరం రెండేళ్ల వరకు అనుబంధ పోషకాహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. ఏఎన్‌ఎం తల్లిపాల ప్రాధాన్యాన్ని వివరించగా, గర్భిణులు, బాలింతలకు బాలామృతం, గుడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు సుజాత, వసంత, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## కారు టాక్సీ యూనియన్ అధ్యక్షుడిగా శంకర్ నాయక్



**కోదాడ, నేటిధాత్రి:** కోదాడ కారు టాక్సీ యూనియన్ అధ్యక్షుడిగా బానోత్ శంకర్ నాయక్ ఎన్నికయ్యారు. ఎన్నికల్లో సమీప ప్రత్యర్థిపై ఆధిక్యం సాధించి అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు, డ్రైవర్లు ఆయనకు అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ సభ్యులందరినీ కలుపుకొని పారదర్శకంగా యూనియన్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభివృద్ధిని చూసే అసత్య ఆరోపణలు: కాంగ్రెస్



**భూపాలపల్లి,నేటిధాత్రి:** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేపడుతున్న అభివృద్ధిని చూసి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి రూ.7 కోట్ల నిధులు తీసుకువచ్చి నాలుగో అంతస్తు నిర్మాణం చేపట్టారని, ప్రజా సంక్షేమమే ఎమ్మెల్యే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవన్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీను, కౌన్సిలర్లు అప్పం కిషన్, కురిమిళ్ల శ్రీనివాస్, శారదరాజు, సహదేవ్, శ్వేత ప్రభాకర్, వెంకీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుల్షన్ నగర్‌లో డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి వినతి

**శేరిలింగంపల్లి,నేటిధాత్రి:** అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని గుల్షన్ నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, మంచినీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డివిజన్ నాయకుడు ఆంజనేయులు సాగర్ డిమాండ్ చేశారు. స్థానికులతో కలిసి వాటర్ బోర్డు డీజీఎం నరేందర్‌రెడ్డి, మేనేజర్ విక్రమ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రధాన డ్రైనేజీ పైప్‌లైన్



దెబ్బతినడంతో మురుగు నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దోమలు, వ్యాధుల ముప్పు పెరిగిందని తెలిపారు. అలాగే తాగునీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వినతిపై స్పందించిన అధికారులు కాలనీలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి డ్రైనేజీ పైప్‌లైన్ల పునరుద్ధరణతో పాటు తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రియాజ్ ఉద్దీన్, వలీయుద్దీన్, కమరుద్దీన్, రహమతుల్లా, సాదత్, అబ్బాస్ భాయ్, ఫరూక్ భాయ్, సలీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## 100 పడకల ఆసుపత్రి ప్రారంభించాలని బీజేపీ ధర్నా

**పరకాల, నేటిధాత్రి:** పరకాలలో కోట్ల రూపాయలతో నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించిన అనంతరం నాయకులు ప్రభుత్వ వైద్య సేవల తీరుపై నిరసన



వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. పగడాల కాళీ ప్రసాద్‌రావు మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. సిద్ధంగా ఉన్న 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి, అవసరమైన వైద్య సిబ్బంది, పరికరాలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. నెల రోజుల్లో ఆసుపత్రిని ప్రారంభించకపోతే పెద్దఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, రాష్ట్ర నాయకులు డా. సిరంగి సంతోష్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. జయంతిలాల్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సోమవారం రేగొండ మండలం లింగాల ఎంజేపీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకుని వారితో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు పోషకాహారం



తీసుకుంటూ క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యా ప్రమాణాలు, వసతులపై అధికారులతో సమీక్షించి, నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఉపాధ్యాయులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ విజన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్మించాలి

### ఏపూరి వెంకటేశ్వర్‌రావు

**పరకాల,నేటిధాత్రి:** ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. పరకాల మండల కేంద్రంలోని అమరధామంలో ఎంఆర్‌పీఎస్ ముఖ్య



నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత దురహంకారం, కుల వివక్ష, సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణానికి ఉద్యమం కృషి చేస్తోందన్నారు. గ్రామాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేసి ఉద్యమాన్ని బలోపేతం చేయడంతో పాటు యువతను ఉద్యమంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో అంకిల్ల రాజు మాదిగ, ఉమామహేశ్వర్ మాదిగ, బండారి సురేందర్ మాదిగ, గద్దల సుకుమార్ మాదిగ, పెండ్యాల మహేందర్ మాదిగ, పసుల సంపత్ మాదిగ, సిలువేరు చిరంజీవి మాదిగ, చేరపాక రవి, శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో మంత్రముగ్ధులను చేసిన మోహినియాట్టం యుగళ నృత్యం



**పటాన్‌చెరు, నేటిధాత్రి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మోహినియాట్టం యుగళ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. నిష్ణాతులైన నర్తకులు నీమా నిఖిల్, వీణా ఉన్నికృష్ణన్ గీతం డాన్స్ స్టూడియోలో అద్భుత ప్రదర్శన ఇచ్చారు. లలితా సహస్రనామంలోని శ్లోకాలతో ప్రారంభమైన ఈ ప్రదర్శనలో మహారాజా స్వాతి తిరునాళ్ రచించిన ఉత్సవప్రబంధం, డాక్టర్ ఎం. బాలమురళీకృష్ణ స్వరపరిచిన థిల్లానను భావయుక్తంగా ఆవిష్కరించారు. నర్తకుల అభినయం, లయబద్ధమైన ప్రదర్శనకు అధ్యాపకులు, విద్యార్థులు, కళాభిమానులు ప్రశంసలు కురిపించారు. భారతీయ శాస్త్రీయ కళలను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై చర్యలు తీసుకోవాలి

**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల భద్రతకు చర్యలు చేపట్టాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్



విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించారు. గురుకులాల్లో నాసిరకం ఆహారం, పరిశుభ్రత లోపం, పర్యవేక్షణలో నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని గురుకులాల్లో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వసతులు కల్పించి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మట్టే శ్రీనివాస్, మల్యాల ప్రవీణ్, శశి, విష్ణు, వరుణ్, ఆదిత్య, ఋషికుమార్, వివేక్, సిద్ధార్థ, రాకేష్, మహేష్, అనీష్, అభి తదితరులు పాల్గొన్నారు.

## బౌరంపేట మైనార్టీ గురుకులాల్లో అధ్వాన్న పరిస్థితులు

**కుత్బుల్లాపూర్, నేటిధాత్రి:** దుండిగల్ మండలం బౌరంపేటలోని మైనార్టీ గురుకుల పాఠశాలల్లో అపరిశుభ్ర వాతావరణం, మౌలిక సదుపాయాల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగుదొడ్లు జాం కావడంతో మురుగు నీరు హాస్టల్





ఆవరణలోకి చేరి దుర్వాసన వెదజల్లుతోందని, కుళ్లిన కూరగాయలతో ఆహారం తయారు చేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అద్దె భవనంలో శేరిలింగంపల్లి, బాలానగర్, కుత్బుల్లాపూర్ మండలాలకు చెందిన మూడు మైనార్టీ గురుకులాలు కొనసాగుతున్నప్పటికీ, కనీసం నేమ్‌బోర్డులు కూడా లేకపోవడంతో 20 శాతం సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. తక్షణమే పరిశుభ్రత మెరుగుపరిచి, మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# విద్యార్థులు ప్రతి పాఠ్యాంశంపై పట్టు సాధించాలి



**సిరిసిల్ల, నేటిధాత్రి:** విద్యార్థులు శ్రద్ధగా చదువుకుంటూ ప్రతి పాఠ్యాంశంపై పట్టు సాధించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి స్టోర్‌రూమ్‌లో ఆహార నిల్వలు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ సైన్స్‌కు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ప్రణాళికాబద్ధంగా చదవాలని, విరామ సమయంలో ఆటలు ఆడుతూ శారీరక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు.

# దళితుల సమస్యలు పరిష్కరించాలని డీహెచ్‌పీఎస్ ధర్నా



**మంచిర్యాల,నేటిధాత్రి:** దళితులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ అమలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అభయహస్తం పథకం కింద దళితులకు రూ.12 లక్షల ఆర్థిక సాయం, భూమిలేని పేదలకు సాగుభూములు, అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు ప్రాధాన్యం, ఎస్సీ సబ్‌ప్లాన్ అమలు, బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ, సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు, బెల్ట్‌షాపుల నియంత్రణ, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు బొల్లం తిలక్ అంబేద్కర్, బడికల మధునయ్య, గునిగంటి నర్సింగరావు, దాసరి రాజా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మదనాచారి



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** మాదాపూర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు మదనాచారి సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మదనాచారి చేరికతో మాదాపూర్ డివిజన్‌లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నాయకురాలు బొబ్బ నవత రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాయల కార్తిక్, మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జైపూర్ ఎంపీడీవోగా శ్రీపతి బాపూరావు బాధ్యతల స్వీకరణ



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండల ఇన్‌చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) శ్రీపతి బాపూరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వనజా రెడ్డి, జిల్లా మండల రెవెన్యూ అధికారి సంతోష్, బాలయ్య, గ్రామీణ నీటి సరఫరా శాఖ సహాయ ఇంజనీర్ మల్లయ్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీపతి బాపూరావు మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పరిపాలన అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# గద్దరన్న వర్ధంతి సభను విజయవంతం చేయాలి



**హనుమకొండ, నేటిధాత్రి:** ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడో వర్ధంతి సందర్భంగా ఈనెల 6న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించే సంస్మరణ సభను విజయవంతం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు హనుమకొండలో వర్ధంతి సభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు ప్రకాశ్ అంబేద్కర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, ప్రజలు, విద్యార్థులు, మేధావులు, అంబేద్కర్‌వాదులు, గద్దర్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కొంద్ర నర్సింగరావు, డాక్టర్ మంద వీరస్వామి, మాదాసి సుదర్శన్, దండు కుమార్, చుంచు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది ప్రజానాయకుడు: గరికపాటి మోహన్‌రావు



**నల్లబెల్లి, నేటిధాత్రి:** ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి అని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు అన్నారు. సోమవారం నల్లబెల్లిలోని పెద్ది నివాసానికి వెళ్లి ఆయన సతీమణి స్వప్న, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పెద్ది చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గరికపాటి మాట్లాడుతూ పెద్ది సుదర్శన్‌రెడ్డి మరణం నర్సంపేట నియోజకవర్గంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలకు తీరని లోటని అన్నారు. రాజకీయాలు వేరైనా ప్రజాసేవలో ఆయన చూపిన అంకితభావం భావితరాలకు ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, సంపత్‌రావు, పుల్లారావు, తడుక వినయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షుడిగా జీవన్‌రాజ్




**మెట్‌పల్లి, నేటిధాత్రి:** జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షుడిగా అంగరి జీవన్‌రాజ్ ఎన్నిక కావడంతో ఆయన స్వగ్రామమైన వెల్లుల్లలో సంబరాలు నెలకొన్నాయి. గ్రామస్థులు, అభిమానులు మిఠాయిలు పంచుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మారుమూల గ్రామానికి చెందిన సాధారణ కుటుంబం నుంచి కృషి, క్రమశిక్షణతో జిల్లా స్థాయి బాధ్యతలు చేపట్టడం యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. జీవన్‌రాజ్ మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు, పోలీసు శాఖ సహచరులు, గ్రామస్థులు ఆకాంక్షించారు.

# జాయింట్ సర్వే నిర్వహించాలని కలెక్టర్‌కు వినతి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి రూరల్ మండలం పందిపంపుల గ్రామ శివారులోని సర్వే నంబర్--34 భూములపై ఫారెస్ట్, రెవెన్యూ శాఖలతో సంయుక్త సర్వే నిర్వహించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సుమారు 70 కుటుంబాలు ఈ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, పట్టాదారు పాస్‌పుస్తకాలు ఉన్నప్పటికీ అటవీ శాఖ అధికారులు బోర్లు, విద్యుత్ సౌకర్యాలకు అనుమతి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు జాయింట్ సర్వే నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దామెర కిరణ్, నందిగామ సర్పంచ్ రాధిక--రవీందర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జీపీడీపీతో గ్రామాభివృద్ధికి ప్రణాళికలు



**కోదాడ, నేటిధాత్రి:** గుడిబండ గ్రామంలో జీపీడీపీ సంకల్ప సభను సర్పంచ్ మందుల నాగయ్య అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్యత ఆధారంగా అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పెద్ది విగ్రహానికి అనుమతి ఇవ్వాలని వినతి

**నెక్కొండ,నేటిధాత్రి:** మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహ ప్రతిష్ఠాపనకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవికి వినతిపత్రం అందజేశారు. నెక్కొండ పట్టణంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన పరిపాలనా అనుమతులు త్వరగా మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రజల ఆకాంక్ష మేరకు విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, సామాజికవేత్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ వార్షిక తనిఖీల్లో భాగంగా కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పనితీరు, కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి, పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదగా వ్యవహరించి, అందిన ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, రౌడీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవ్‌పూర్ సీఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్ద



**సూర్యాపేట, నేటిధాత్రి:** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన సమీక్షలో పెండింగ్ అర్జీలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, కొత్త దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈసారి ప్రజావాణికి మొత్తం 117 దరఖాస్తులు అందగా, వాటిని సంబంధిత శాఖలకు పంపించినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ హరి సింగ్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం



**మంచిర్యాల, నేటిధాత్రి:** మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం వన మహోత్సవంలో భాగంగా రాముని చెరువు వద్ద ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావుతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం హాజీపూర్ మండలంలో ఫామ్‌పాండ్, బోర్‌వెల్ రీఛార్జ్ పనులకు శంకుస్థాపన చేసి, రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా ఆస్పత్రి సమస్యలు పరిష్కరించాలి



**ములుగు టౌన్, నేటిధాత్రి:** జిల్లా ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం నాయకులు ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆస్పత్రిలో మందులు, వైద్య సిబ్బంది కొరత, నిర్ధారణ పరీక్షల సౌకర్యాల లేమి, శానిటేషన్, తాగునీరు, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొర్ర రాజు, కలువల రవీందర్, పురుషోత్తం, రమేష్, కొడపాక చంటి, సూర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 200 మంది విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



**జహీరాబాద్, నేటిధాత్రి:** సామాజిక సమరసత, యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో 200 మంది పేద విద్యార్థులకు నోటుపుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ విద్య ప్రతి చిన్నారి హక్కు అని, సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో పూజ్య శ్రీ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, అరిగే చంద్రమౌళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఉత్తమ్ పద్మావతి యువసేన సాయం



**నడిగూడెం, నేటిధాత్రి:** అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన గడ్డం మైకు భద్రయ్య కుటుంబానికి ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో రూ.5 వేల నగదు, 25 కిలోల బియ్యం అందజేశారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఈ సాయాన్ని అందజేస్తూ, గత 12 ఏళ్లుగా యువసేన ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, భవిష్యత్తులోనూ పేదలకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో గడ్డం లక్ష్మీనారాయణతో పాటు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి పనులు వేగవంతం చేయాలి:



**పటాన్‌చెరు, నేటిధాత్రి:** గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మౌలిక వసతుల కల్పన, పెండింగ్ పనుల పూర్తి, సిఎస్ఆర్ నిధుల వినియోగంపై దిశానిర్దేశం చేశారు. టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవోలు, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మూడు నెలలుగా వేతనాలు లేవు.. ఫీల్డ్ అసిస్టెంట్ల ఆవేదన



**జహీరాబాద్, నేటిధాత్రి:** గత మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఝరాసంగం మండలం కంబాలపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్ పటేల్ మాట్లాడుతూ, పెన్‌డౌన్ నిరసనకు దూరంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ జీతాలు చెల్లించడం లేదని అన్నారు. గుంతలు తవ్వించడం, మొక్కలు నాటించడం, నర్సరీ పర్యవేక్షణ, ఫోటోలు అప్‌లోడ్ చేయడం వంటి పనులు నిరంతరం చేస్తున్నామని, వెంటనే మూడు నెలల బకాయి వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బీఎంఎస్ పోరాట ఫలితమే పీకే--2 ప్రాజెక్టు: శ్రీధర్ రెడ్డి

**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** మణుగూరు పీకే--2 డిప్‌సైడ్ విస్తరణ ప్రాజెక్టు సింగరేణికి దక్కడం బీఎంఎస్ పోరాట ఫలితమేనని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టు కేటాయింపులో కృషి చేసిన బీఎంఎస్ జాతీయ నాయకుడు కే. లక్ష్మారెడ్డి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టుతో మణుగూరు ప్రాంత అభివృద్ధితో పాటు కార్మికుల ఉపాధి భద్రతకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

# చేనేత చైతన్య మహాసభను విజయవంతం చేయాలి



**సిరిసిల్ల, నేటిధాత్రి:** తెలంగాణ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 5న కరీంనగర్‌లో నిర్వహించనున్న చేనేత చైతన్య మహాసభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించిన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీగాద మైసయ్య మాట్లాడుతూ, చేనేత అభివృద్ధి, సమస్యల పరిష్కారం, ఐక్యతే మహాసభ లక్ష్యమన్నారు. చేనేత కళాకారులు, పద్మశాలి సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో దూడం శంకర్, మండల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి సబ్బులు, కొబ్బరి నూనె పంపిణీ




**పరకాల, నేటిధాత్రి:** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ్య, వాటర్ సప్లై, ఎలక్ట్రిసిటీ విభాగాల సిబ్బందికి 2025--26 సంవత్సరానికి సంబంధించిన సబ్బులు, కొబ్బరి నూనెను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ, సిబ్బంది సంక్షేమానికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పి. పవన్, కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి



**చర్ల, నేటిధాత్రి:** చర్ల మండలంలోని దళిత కుటుంబాలకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, బడ్జెట్ నిధులు వెంటనే విడుదల చేయాలని సీనియర్ జర్నలిస్ట్ నరసింహ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం పథకం కింద రూ.12 లక్షల సాయం అందించాలని కోరారు. అలాగే పూర్తిస్థాయి సబ్సిడీతో టీజీఎస్ఆర్టీసీ బస్సులు, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి, దళిత విద్యార్థులకు రూ.65 వేల ఆర్థిక సాయం నేరుగా ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ఆదివాసీ చట్టాలు అమలు చేయాలి



**గుండాల,నేటిధాత్రి:** ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో 1/70 ఎల్టీఆర్, పేసా, అటవీ హక్కుల చట్టాలను కచ్చితంగా అమలు చేసి అక్రమ వడ్డీ వ్యాపారులు, భూ ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తుడుందెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య డిమాండ్ చేశారు. గుండాలలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గిరిజనేతరులు ఆదివాసీల భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. మండలంలో అనధికారికంగా వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఐటీడీఏ పీఓ, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. అధికారులు స్పందించకపోతే దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే లైసెన్సులు రద్దు



**పరకాల, నేటిధాత్రి:** పరకాల మండలంలో ఎరువుల విక్రయ కేంద్రాలను సోమవారం ఏడీఏ జాలిగపు అవినాష్ వర్మ, ఆర్డీఓ సంయుక్తంగా తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, విక్రయ రికార్డులు, ధరల పట్టికలను పరిశీలించి డీలర్లకు సూచనలు చేశారు. అనంతరం రైతు వేదికలో డీలర్లకు సెంట్రల్ ఫెర్టిలైజర్ సేల్ యాప్ వినియోగంపై శిక్షణ నిర్వహించారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించడం, నల్లబజారుకు తరలించడం వంటి ఉల్లంఘనలు చేస్తే లైసెన్సులు సస్పెండ్ లేదా రద్దు చేస్తామని ఏడీఏ అవినాష్ వర్మ హెచ్చరించారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్‌లో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 70 దరఖాస్తులు స్వీకరించగా, భూ సమస్యలు, విద్య, గ్రామపంచాయతీ, మున్సిపల్, దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన వినతులను సంబంధిత శాఖలు వెంటనే పరిష్కరించాలని సూచించారు. అనంతరం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "10 కోట్ల నషా ముక్తి ప్రతిజ్ఞ మహా అభియాన్--2026" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆగస్టు 6 నుంచి 20 వరకు జిల్లాలో వ్యసన నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.







# నగర పర్యావరణానికి జీవం పోస్తున్న హైడ్రా

## హైడ్రా చర్యలవల్ల పెరిగిన భూగర్భ జాలాల మట్టం



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

### హైడ్రా కోసం ప్రజల అడుగులు..భారీ సంఘీభావ ర్యాలీ!



### ప్రభుత్వ భూములను కాపాడిన హైడ్రా



హైదరాబాద్, నేటిధాత్రి:

హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చడంలో, అలాగే నాలాలు మరియు చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల ఆక్రమణలను తొలగించడంలో హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ (ప్రొటెక్షన్ ఏజెన్సీ) అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నదనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. అక్రమ కట్టడాలను క్లియర్ చేయడం ద్వారా నగరం ఎదుర్కొంటున్న ప్రధాన పర్యావరణ మరియు వరద సమస్యలకు చక్కని పరిష్కారం చూపింది. నగరంలో వర్షపు నీరు సజావుగా సాగడానికి నాలాలు, చెరువుల బఫర్ జోన్లు ఎంతో ముఖ్యం. అక్రమ కట్టడాల వల్ల ఇవిఇరుకైపోవడంతో కొద్దిపాటి వర్షానికే కాలనీలు మునిగిపోయేవి. నగరాన్ని వరదలనుంచి రక్షించాలంటే వీటని తొలగించడం అత్యంత అవసరం. ఆ పనిని హైడ్రా చక్కగా పూర్తిచేస్తున్నది. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో కాంక్రీట్ కట్టడాలను తొలగిం చడం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇం కే అవకాశం పెరుగుతుంది. ఇది నగరంలో పడిపోతున్న భూగర్భ జల మట్టాలను మళ్లీ పెంచడానికి ఎంతగానో దోహదపడుతోంది. ఆక్రమణలకు గురైన చెరువులను స్వాధీనం చేసుకుని, వాటి చుట్టూ మొక్కలు నాటడం, వాకింగ్ ట్రాక్‌లు మరియు పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా నగర పర్యావరణానికి సరికొత్త జీవం పోస్తున్నారు. జలవనరుల చుట్టూ ఉండే బఫర్ జోన్లు పక్షులు, కీటకాలు మరియు స్థానిక వఋక్షజాలానికి ఆవాసాలుగా ఉంటాయి. ఆక్రమణలు తొలగించ డం వల్ల ఈ సహజ పర్యావరణ వ్యవస్థ మళ్లీ పుంజుకోవడం కీలకం!

### ఉప్పల్ నల్ల చెరువుకు పూర్వవైభవం

ఉదాహరణకు ఉప్పల్ నల్లచెరువు చుట్టూ వున్న అక్రమ కట్టడాలను పూర్తిగా తొలగించి, చెరు వుకు హైడ్రా పూర్వ వైభవాన్ని తెచ్చింది. దీనివల్ల వరద సమస్యలు తగ్గడం, చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే ప్రశంసలు పొందిన ఈ ప్రాజెక్ట్ ద్వారా చెరువును పూర్తిగా పునరుద్ధరించి, చుట్టుపక్కల మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకున్నా రు. అ గాపురా నాలా నుంచి 56 ట్రక్‌ల పూడిక, ప్లాస్టిక్ మరియు గఅహా వ్యర్థాలను మానవ శ్రమతో తొలగించారు. ఇరుకైన ఈ డ్రైనేజీ ఛానల్ నుండి టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు, పాత పరుపులుమరియు పూడికను తొలగించి మూసీ నదికి వరద నీటి ప్రవాహాన్ని సులభతరం చేశారు. దీనివల్ల మెహదీపట్నం, నాంపల్లి పరిసరాల నుండి మూసీ నదికి వర్షపు నీరు సజావుగా పారుతోంది. రామంతాపూర్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ మరియు బఫర్ జోన్ పరిధిలో ఉన్న జీం2 కమర్షియల్ బిల్డింగ్, ఆటో గ్యారేజీలను కూల్చివేశారు. 16 ఎకరాల ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకుని ఎఫ్‌టీఎల్ పరిధిని విస్తరించారు.రూ.19 కోట్ల వ్యయంతో చేపట్టిన చెరువు పునరుద్ధరణ ప్రాజెక్టులో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ వాణిజ్య నిర్మాణాలను తొలగించారు. ఈ విధంగా కఠినమైన నిబంధనలు (జీఓ.ఎంఎస్ నెం. 168) అమలు చేయడం ద్వారా, రియల్ ఎస్టేట్ లాబీలకు చెక్ పెట్టి హైదరాబాద్ భవిష్యత్తు తరాలకు సురక్షితమైన మరియు కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించడంలో హైడ్రా కీలకపాత్ర పోషిస్తోంది.

### ప్రజల మద్దతు

హైదరాబాద్‌లో చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపునకు హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై రాజకీయంగా విమర్శలు వస్తున్నప్పటికీ, స్థానిక ప్రజల నుండి మాత్రం సంపూర్ణ మద్దతు లభిస్తోంది. ఇరుకైన కాలనీలలో నివసించే సాధారణ పౌరులు హైడ్రా చర్యలను స్వాగతిస్తున్నారు. గతంలో కేవలం 5 సెంటీమీటర్ల వర్షానికే అమీర్‌పేట, ఉప్పల్ వంటి అనేక లోతట్టు ప్రాంతాలు పూర్తిగా మునిగిపోయేవి. హైడ్రా నాలాలను క్లియర్ చేయడంతో, ఈ వర్షాకాలంలో వరద నీరు సాఫీగా సాగిపోవడాన్ని స్థానికులు కళ్లారా చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగునీటితో నిండిపోయిన ఉప్పల్ నల్లచెరువు, బతుకమ్మ కుంట వంటి వాటిని హైడ్రా కేవలం కొన్ని నెలల్లోనే స్వచ్ఛమైన జలాశయాలుగా మార్చింది. ఈ మార్పు స్థానిక కాలనీల రూపురేఖలను మార్చడంతో ప్రజలు సంతోషిస్తున్నారు. చెరువుల పూడికతీతతో చుట్టుపక్కల ప్రాంతాల లో బోర్లలో నీటి మట్టాలు పెరిగాయి. దుర్వాసన, దోమల బెడద తగ్గడం వల్ల స్థానిక నివాసితుల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. బడా బిల్డర్లు, రాజకీయ నాయకులు కబ్జా చేసిన సుమారు రూ.50,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను, పార్కులను హైడ్రా స్వాధీనం చేసుకుంది. చట్టం ముందు అందరూ సమానమే అని **నిరూపించడం ప్రజల్లో నమ్మకాన్ని పెంచింది.**

మొదట్లో కూల్చివేతలపై ప్రజల్లో కొంత సందేహం ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయి ఫలితాలు చూసిన తర్వాత మద్దతు వెల్లువెత్తింది. శేరిలింగంపల్లి (తుమ్మిడికుంట), మధురానగర్ వంటి ప్రాంతాలలో స్థానిక ప్రజలు భారీ వర్షంలో సైతం హైడ్రాకు మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు.కమిషనర్ ఏవీ రంగనాథ్ మరియు హైడ్రా బలందానికి మద్దతుగా నగర పౌరులు ఛేంజ్.ఆర్గ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో ఆన్‌లైన్ పిటిషన్లు ప్రారంభించి సంతకాలు సేకరిస్తున్నారు. కేవలం కట్టడాలు కూల్చడమే కాకుండా, చెరువుల వద్ద ఆశ్రయం కోల్పోయిన పేద కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని హైడ్రా ప్రభుత్వానికి సిఫార్సు చేయడం, మోసంచేసిన బిల్డర్ల నుండి బాధితులకు పరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవడం ప్రజల మద్దతును మరింత పెంచింది.

హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు హైడ్రా చేపట్టిన కఠినమైన ఆపరేషన్లు మరియు విజయాలు, తెలంగాణలోని ఇతర ప్రధాన నగరాలైన వరంగల్ వంటి ప్రాంతాలలో కూడా పెద్ద ఎత్తున ప్రజల మద్దతు మరియు స్పందనను రాబడుతున్నాయి. హైదరాబాద్ తరహా పర్యావరణ పరిరక్షణ మరియు కబ్జాల తొలగింపు తమ నగరంలోనూ జరగాలని వరంగల్ ప్రజలు బలంగా కోరుతున్నారు. హైదరాబాద్ హైడ్రా విజయవంతం కావడంతో, వరంగల్ పౌర సమాజాలు మరియు పర్యావరణ వేత్తలు తమ నగరంలో కూడా వాడ్రా (వరంగల్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ (ప్రొటెక్షన్) అనే ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యుఎంసీ) పరిధిలో సుమారు 170కి పైగా చెరువులు ఉన్నాయి. వీటిలో చాలా వరకు ఎఫ్‌టీఎల్ (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్లు కబ్జాలకు గురికావడం వల్ల వరంగల్‌లో కూడా కొద్దిపాటి వర్షాలకే వరదలు ముంచెత్తుతున్నాయి. హైడ్రా లాంటి కఠినమైన సంస్థ ఉంటేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని స్థానికులు భావిస్తున్నారు. వరంగల్‌కు చెందిన పలు పర్యావరణ గ్రూపులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు హైదరాబాద్‌లో హైడ్రా చీఫ్ ఏవీ రంగనాథ్‌కు మద్దతుగా జరుగుతున్న సంఘీభావ ర్యాలీలకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. భూమాఫియా కోర్టులను తప్పుదోవ పట్టించి హైడ్రాను ఆపాలని చూస్తోందని, దానికి లంగవద్దని వరంగల్ మేధావులు పిలుపునిస్తు న్నారు.హైడ్రాకు మద్దతుగా వివిధ నగరాలు, ప్రాంతాలలో ప్రజలు రోడ్లపైకి వచ్చి సంఘీభావం ప్రకటిస్తున్నారు. వందలాది కాలనీ నివాసితులు మరియు స్వచ్ఛంద సంస్థలు వాకథాన్‌లు నిర్వహిస్తున్నారు. వీటిల్లో వందలాది మంది పాల్గొంటున్నారు. నాలాల పునరుద్ధరణను ఆపకూడదు, హైడ్రాకు మరిన్ని అధికారాలు ఇవ్వాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వంటి నగరాల ప్రజలు ఆన్‌లైన్ సంతకాల సేకరణలో పాల్గొంటూ సంఘీభావం తెలుపుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో హైడ్రా విభాగాలు ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేస్తున్నారు. వరంగల్‌లో ప్రస్తుతం 75 చెరువులపై జరుగుతున్న డ్రోన్ మరియు జీపీఎస్ సర్వేలకు స్థానిక నివాసితులు స్వచ్ఛందంగా సమాచారం అందిస్తున్నారు. అంతేకాదు ఆక్రమణదారుల వివరాలను దాచకుండా బహిర్గతం చేయాలని కోరుతున్నారు. హైడ్రా ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రధాన పట్టణాల్లోని రియల్ ఎస్టేట్ మరియు భూమాఫియా గుండెల్లో వణుకు పుట్టించిందని, అందుకే వరంగల్ వంటి నగరాల నుండి ఈ స్థాయిలో మద్దతు వస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు.

### రియల్ ఎస్టేట్ మాఫియా అడ్డంకులు

హైదరాబాద్‌లో చెరువులు, నాలాల పరిరక్షణ కోసం హైడ్రా చేపడుతున్న ఆపరేషన్లను అడ్డుకోవడానికి రియల్ ఎస్టేట్ మాఫియా, పెద్ద పెద్ద బిల్డర్లు మరియు అక్రమ కబ్జాదారులు వ్యవస్థలోని లసుగులను వాడుకుంటూ ప్రతి దశలోనూ తీవ్రమైన ఆటంకాలు సఅష్టిస్తున్నారు. ప్రభుత్వ భూములు, నీటి వనరులను కాపాడకుండా హైడ్రాను నిలువరించేందుకు వివిధ రకాల వ్యూహాలను అనుసరిస్తున్నారు. భూకబ్జాదారులు తప్పుడు పత్రాలు మార్చిన మ్యాప్‌లను సఅష్టించి కోర్టుల నుండి స్టే తెచ్చుకుంటున్నారు. ఉదాహరణకు, లోతుకుంట భూముల వివాదంలో ఒక ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ దాదాపు రూ.10,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేట్ ఆస్తిగా చూపిస్తూ కోర్టులను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించిందని హైడ్రా కమిషనర్ తెలిపారు. హైడ్రా అధికారులపై వ్యక్తిగత ఒత్తిడి తెచ్చేందుకు మాఫియా కోర్టులను ఆశ్రయిస్తోంది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై కేవలం రెండేళ్లలోనే 63కు పైగా కోర్టు ధిక్కరణ కేసులు నమోదు చేయించారు. ఈ కేసులన్నీ సాధారణ పౌరులు వేసినవి కావని, తాము అడ్డుకున్న బడా భూమాఫియా కావాలనే చేయించినవని అధికారులు స్పష్టం చేశారు.చట్టం ప్రకారం ఆక్రమణలైనా సరే కూల్చివేతలకు ముందు ముందస్తు నోటీసులు ఇవ్వడం తప్పనిసరి. అయితే నోటీసులు ఇస్తే వెంటనే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుంటారనే ఉద్దేశంతో కొన్నిసార్లు హైడ్రా నేరుగా వెళ్తోంది. దీనిని ఆసరాగా చేసుకుని మాఫియా, "హైడ్రా చట్టాన్ని గౌరవించడం లేదు, సమాంతర ప్రభుత్వం నడ ుపుతోంది" అంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు వేసి స్టేలు సాధిస్తోంది. ఏ సర్వే నంబర్ ప్రభుత్వానిది, ఏది ప్రైవేటుది అనే విషయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల మధ్య స్పష్టమైన సమన్వయం లేకపోవడాన్ని బిల్డర్లు అనుకూలంగా మార్చుకుంటున్నారు. కొండాపూర్ వంటి ప్రాంతాలలో ఒక సర్వే నంబర్‌కు బదులు మరో సర్వే నంబర్‌లోని కాంపౌండ్ వాల్ కూల్చారని కోర్టులను ఆశ్రయించి, హైడ్రా చర్యలను వివాదాస్పదం చేస్తున్నారు. తాము కబ్జా చేసిన చెరువులను కాపాడుకోవడానికి మాఫియా రాజకీయ శక్తులను వాడుకుంటోంది. హైడ్రా కేవలం పేదల ఇళ్లను కూలుస్తోందని, రియల్ ఎస్టేట్ రంగాన్ని కుప్పకూలు స్తోందని ప్రజల్లో తప్పుడు ప్రచారం సఅష్టించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు.

రియల్ ఎస్టేట్ మాఫియా తప్పుడు పత్రాలతో స్టేలు తెచ్చుకోవడం వల్ల క్షేత్రస్థాయిలో కూల్చివేతలు మరియు సర్వే పనులు తాత్కాలికంగా నిలిచిపోతున్నాయి. కోర్టు ఆదేశాల ప్రకారం మళ్లీ ఎఫ్‌టీఎల్ , బఫర్ జోన్ల డ్రోన్ సర్వేలు నిర్వహిస్తున్నారు. వందలాది పిటిషన్లు వేయడం ద్వారా అధికార్లను నిరంతరం కోర్టు విచారణలకే పరిమితమయ్యేలా చేస్తున్నారు. వీటిని ఎదుర్కొనడానికి లీగల్ టీమ్‌ను బలోపేతం చేసి చట్టబద్ధంగా కౌంటర్లు దాఖలు చేయాల్సి వస్తోంది. వ్యవస్థాపర మైన తప్పులను ఎత్తిచూపుతూ హైకోర్టు నుండి అధికారుల బదిలీ డిమాండ్లు లేదా తీవ్ర విమర్శలు వచ్చేలా చేస్తున్నారు. అయితే హైడ్రా ప్రభుత్వ నిబంధనల పరిధిలోనే పారదర్శకంగా ముందుకెళ్తామని స్పష్టం చేస్తున్నది. ఇలాంటి ఎన్నో న్యాయపరమైన మరియు వ్యవస్థాపరమైన అడ్డం కులు ఉన్నప్పటికీ, దాదాపు రూ. 1.5 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను, ఎన్నో సహజ జలవనరులను కాపాడటంలో హైడ్రా వెనకడుగు వేయకుండా పోరాడుతోంది.

### వివిధ జిల్లా కేంద్రాల్లో హైడ్రాకు మద్దతుగా ర్యాలీలు

హైదరాబాద్‌లో చెరువులు, నాలాల పరిరక్షణ మరియు ప్రభుత్వ భూముల రక్షణ కోసం హై డ్రా తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాలు తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీశాయి. ఇటీవల హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను ఆ పదవి నుండి తొలగించాలంటూ హైకోర్టు జారీ చేసిన సింగిల్ బెంచ్ ఆదేశాల నేపథ్యంలో, హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ వంటి ఇతర ప్రధాన నగరాలలో పర్యావరణ వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు మరి యు స్థానిక ప్రజల నుండి మద్దతు ర్యాలీలు మరియు ఉద్యమాలు ఊపందుకున్నాయి. ఓరుగల్లు వ్యాప్తంగా ఉన్న పర్యావరణ పరిరక్షణ కమిటీలు, విద్యావంతుల వేదికలు వరంగల్ చౌరస్తాలవద్ద ప్లకార్డులతో నిరసనలు, మద్దతు ప్రదర్శనలు చేపట్టాయి. వరంగల్‌లో ఉన్న భద్రకాళి చెరు వు, వడ్డేపల్లి చెరువు మరియు కోట చెరువుల బఫర్ జోన్లు తీవ్రంగా కబ్జాకు గురయ్యాయని, హైదరాబాద్ తరహాలోనే ఇక్కడ కూడా వాడ్రా ఏర్పాటు చేసి కూల్చివేతలు జరపాలని డిమాండ్ చేస్తూ కాలనీ వాసులు ర్యాలీలు నిర్వహించారు. కరీంనగర్ నగర పరిధిలోని లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ ఎండీ) ముంపు ప్రాంతాలు మరియు నగరంలోని స్థానిక చెరువుల ఆక్రమణలపై ఆందోళన వ్యక్తం చేస్తూ సామాజిక కార్యకర్తలు సంఘీభావ ప్రదర్శనలు చేశారు. కమిషనర్ రంగ నాథ్ లాంటి నిబద్ధత గల అధికారులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందంటూ కరీంనగర్ ప్రధాన కూడళ్లలో యువత, స్వచ్ఛంద సంస్థలు శాంతియుత ర్యాలీలు చేపట్టారు. మున్నేరు నది కబ్జాల కారణంగా గతంలో ఖమ్మం నగరం ఎదుర్కొన్న భీకర వరదల అనుభవాలను గుర్తుచేసుకుంటూ స్థానిక నివాసితులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చారు. నదీ పరివాహక ప్రాంతాలలో, చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేయడానికి ఖమ్మంలో కూడా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ విభాగం కావాలంటూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఇంద్రానగర్, ఖానాపూర్ వంటి ప్రాంతాల్లోని జలవనరుల పరిరక్షణకై స్థానిక పౌర సమాజాలు సంఘీభావ సభలు, కాలనీ వాకథాన్‌లు నిర్వహించాయి. రియల్ ఎస్టేట్ మాఫియా ఒత్తిళ్లకు లంగి అధికారులు వెనకడుగు వేయవద్దని, చట్టబద్ధంగా చెరువుల రక్షణ కొనసాగాలని వారు నినాదాలుచేశారు.

### ర్యాలీల్లో ప్రధాన డిమాండ్లు

వరంగల్, హన్మకొండ చౌరాస్తాల్లో మేధావుల ర్యాలీలు, సదస్సులు నిర్వహించారు. చెరువుల డ్రోన్ సర్వే నివేదికలను బయటపెట్టి, ఆక్రమణలను తక్షణమే కూల్చాలని డిమాండ్ చేశారు. క రీంనగర్‌లో సామాజిక కార్యకర్తలు ప్లకార్డుల ప్రదర్శన చేపట్టి కోర్టుల పేరుతో చట్టంలో లసు గులను వాడుకునే భూమాఫియాపై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. ఖమ్మంలోమున్నేరు బాధితుల మద్దతు సభలు నిర్వహించారు. నాలాలు కబ్జా చేసిన బడా బిల్డర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ మినహాయింపులు ఇవ్వకూడదని ప్రభుత్వాన్ని కోరారు. నిజామాబాద్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు. హైడ్రా తరహా అధికారాలు జిల్లా కలెక్టర్లు మరియు మున్సిపల్ కమిషనర్లకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలలో వస్తున్న ఈ స్పందనకు హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి (తుమ్మిడికుంట) మరియు మధురానగర్, అమీర్‌పేట పరిసర ప్రాంతాలలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు నిర్వహించిన భారీ ప్రదర్శనలే స్ఫూర్తిగా నిలిచాయి. ప్రభుత్వంపై మరియు న్యాయవ్యవస్థపై పౌరుల ఒత్తిడి పెంచడం ద్వారానే పర్యావరణాన్ని కాపాడుకోగలమని ఆయా జిల్లాల ప్రజలు భావిస్తున్నారు.

### జిల్లాల్లో ప్రత్యేక రీజినల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ యాక్ట్

తెలంగాణ విపత్తు నిర్వహణ (సవరణ) చట్టం పరిధిలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజా మాబాద్ వంటి నగరాల కోసం ప్రభుత్వం ప్రత్యేక పట్టణ విపత్తు నిర్వహణ విభాగాల ఏర్పాటు ను ప్రతిపాదిస్తోంది. హైదరాబాద్ 'హైడ్రా' విజయవంతం కావడంతో, అదే తరహా చట్టబద్ధమైనఅధికారాలను జిల్లాలకు విస్తరించడం ఈ వ్యూహం యొక్క ముఖ్య ఉద్దేశం. కొత్త సవరణల ప్రకారం, మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్న ప్రతి ప్రధాన నగరంలో ప్రత్యేక పట్టణ విపత్తు నిర్వహణ సంస్థలను (ఉదాహరణకు వరంగల్‌లో వాడ్రా) ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాలకు చట్టబద్ధమైన అధికారాలు లభిస్తాయి. ఎఫ్‌టీఎల్ మరియు బఫర్ జోన్ల చట్టపరమైన రక్షణ కోసం కేవలం జీ వోల ద్వారా కాకుండా, అసెంబ్లీ చట్టం లేదా ఆర్డినెన్స్ ద్వారా ఈ ప్రాంతీయ సంస్థలకు పూర్తి స్థాయి చట్టపరమైన అధికారాలు కల్పించనున్నారు. దీనివల్ల రియల్ ఎస్టేట్ మాఫియా కోర్టులనుఆశ్రయించి స్టేలు తెచ్చుకునే లసుగులు తగ్గుతాయి. ప్రాంతీయ విపత్తు నిర్వహణ విభాగాలకు ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు మరియు మున్సిపల్ కమిషనర్లు కో–ఛైర్మన్లుగా వ్యవహరిస్తూ, కబ్జాల కూల్చివేతలపై తక్షణ నిర్ణయాలు తీసుకునేలా అధికారాల వికేంద్రీకరణ జరుగుతుంది.హైదరాబాద్ తరహాలోనే ప్రతి రీజినల్ పరిధిలోనూ కబ్జాలు, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసంపై కేసులు నమోదు చేయడానికి ప్రత్యేక పోలీస్ స్టేషన్లు మరియు టాస్క్‌ఫోర్స్ విభాగాలు ఏర్పాటవుతాయి. భద్రకాళి, వడ్డేపల్లి చెరువుల బఫర్ జోన్ల పునరుద్ధరణ కోసంవరంగల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఏజెన్సీ (వాడ్రా) ఏర్పాటు కానున్నది. ఖమ్మం మున్నేరు నదీ పరివాహక టాస్క్‌ఫోర్స్ ను ఏర్పాటు చేసి మున్నేరు నది కబ్జాలను తొలగించి నగరానికి వరద ముప్పు తప్పించడానికి చర్యలు తీసు కుంటున్నారు. కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ ఎండీ) ప్రొటెక్షన్ వింగ్ ను ఏర్పాటు చేసి ఎల్ ఎండీ ముంపు ప్రాంతాలు, స్థానిక జలాశయాల చట్టబద్ధమైన రక్షణ కల్పించనున్నారు. నిజామాబాద్‌అర్బన్ లెవలె డెవలప్‌మెంట్ అథారిటీ ని ద్వార ఖానాపూర్ మరియు ఇంద్రానగర్ చెరువుల కబ్జాల నియంత్రణ పనులు చేపట్టనున్నారు. ఇటీవల హైదరాబాద్ హైకోర్టు హైడ్రా యొక్క కొన్ని కూల్చివేత పద్ధతులపై మరియు నోటీసుల విధానంపై అభ్యంతరాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో, జిల్లాల్లో ఏర్పాటు చేయబోయే రీజినల్ యాక్ట్‌లో సహజ న్యాయసూత్రాలను పక్కాగా పొందుపరచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. చట్టబద్ధమైన నోటీసుల వ్యవధిని నిర్దేశించడం, డ్రోన్ సర్వేల డిజిటల్ రికార్డులను పబ్లిక్ డొమైన్‌లో ఉంచడం ద్వారా ఈ ప్రాంతీయ సంస్థలను మరింత పారదర్శకంగా మార్చనున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

### రంగనాథ్‌కు ప్రభుత్వ మద్దతు

హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తుల పరిరక్షణ సంస్థ (హైడ్రా) కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌ను పదవి నుంచి తప్పించాలంటూ తెలంగాణ హైకోర్టు ఇటీవల జారీ చేసిన ఆదేశాలపై ము ఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత దీటుగా స్పందించింది. హైకోర్టు ఉత్తర్వులను సు ప్రీంకోర్టు లేదా ఉన్నత ధర్మాసనంలో చట్టపరంగా సవాలు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేస్తూ, కమిషనర్‌కు తన సంపూర్ణ మద్దతును ప్రకటించింది. అధికారుల నియామకం, బదిలీలు అనేవి పూర్తిగా ప్రభుత్వ విచక్షణాధికారాలు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు ఇచ్చిన సింగిల్ బెంచ్ తీర్పును నిశితంగా పరిశీలించి, దానిపై ఉన్నత న్యాయస్థానంలో అప్పీలుకు వెళ్తామని ప్రకటించారు. చెరువులు, నాలాలు, పార్కులను కబ్జా చేసిన బడా శక్తులు తప్పుడు పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ముఖ్యమంత్రి ఆరోపించారు. హైడ్రాపై కావాలనే కోర్టు ధిక్కరణ కేసులు వేసి, ఏజెన్సీని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేవలం కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నాయనే కారణంతో ఒక అధికారిని తొలగించలేమని ప్రభు త్వం పేర్కొంది. గతంలో మాజీ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ కూడా దాదాపు 400 కోర్టు ధిక్కరణ కేసులను ఎదుర్కొన్నారని, కాబట్టి రంగనాథ్ తన విధులను యథావిధిగా నిర్వహించవచ్చని భరోసా ఇచ్చింది. ఈ పరిణామాల వల్ల హైడ్రా పనులు ఆగిపోవని, ఈ ఏజెన్సీని మరింత శక్తివంతంగా మారుస్తామని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతటి బడా కబ్జాదారుల పైనైనా చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నందున ఆయన్ను మార్చాలని హైకోర్టు ఆదేశించింది. అధికారుల పోస్టింగులు తమ పరిధిలోనివని, కోర్టు పరిశీలనలను చట్టబద్ధంగా సవాలు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ముందస్తు నోటీసులు లేకుండా హైడ్రా భూముల్లోకి ప్రవేశించిందని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కబ్జాదారులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, చట్టపరిధిలోనే చర్యలు ఉంటాయని ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వ భూముల రక్షణే ధ్యేయమని స్పష్టం చేసింది. రంగనాథ్ దాఖలు చేసిన నిరపేక్ష క్షమాపణ అఫిడవిట్‌ను కోర్టు తోసిపుచ్చింది. కోర్టుల పట్ల పూర్తి గౌరవం ఉందని, అయితే ఏజెన్సీ లక్ష్యం దెబ్బతినకుండా పైకోర్టులను ఆశ్రయిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతిపెద్ద సంస్కరణలలో హైడ్రా ఒకటని, దేశవ్యాప్తంగా దీనికి ప్రశంసలు దక్కాయని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కాబట్టి ఎలాంటి ఒత్తిళ్లకు లంగకుండా రంగనాథ్ వెనుక ప్రభుత్వం కొండలా నిలబడుతుందని పరోక్షంగా సందేశం ఇచ్చింది.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01.
Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999